

అనంత జనశక్తి

జనం కోసమే మా అక్షరం

16.11.2026
సోమవారం| రంగారెడ్డి
సంపుటి : 01 | సంచిక:137
పేజీలు : 08 | వెల: రూ.5

AJS అనంత జనశక్తి జనం కోసమే మా అక్షరం

PUBLISHED BY ANANTAPUR, KADAPA, CHITTOR, VISAKHAPATNAM, SRIKAKULAM, EALLURU, TIRUPATHI, ONGOLE, VIJAYAWADA, NELLORE, PRAKASHAM, GUNTUR, KURNOOL.



చంద్రబాబును కలిసిన వైఎస్ షర్మిల

ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును ఆదివారం హైదరాబాద్‌లో కలిశారు. తన కుమార్తె అంజలిరెడ్డి వివాహ వేడుకకు విచ్చేసి... కాబోయే వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ ఆహ్వాన పత్రిక అందజేశారు.

గిరిజనులను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు



న్యూఢిల్లీ, నవంబర్ 15, అనంతజనశక్తి న్యూస్


గిరిజనుల సంక్షేమం, హక్కుల విషయంలో గత ప్రభుత్వాలపై ప్రధాని నరేంద్ర మోడీ విమర్శలు గుప్పించారు. తమ ప్రభుత్వం గిరిజనులకు హక్కులు కల్పించడంతో పాటు విద్య, ఆరోగ్యం, గృహాలు, ఉపాధి వంటి ప్రాథమిక సదుపాయాలను అందించేందుకు కృషి చేసిందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం జన్‌జాతీయ గౌరవ్ దివస్ కార్యక్రమంలో పాల్గొని గిరిజన సమాజాల అభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు.

- జన్‌జాతీయ గౌరవ్ దివస్‌లో ప్రధాని మోడీ విమర్శలు
- గిరిజనులకు హక్కులు కల్పించడంతో పాటు
- విద్య, ఆరోగ్యం, గృహాలు, ఉపాధి ప్రాథమిక హక్కులు
- సదుపాయాలను అందించేందుకు కృషి చేశాం

2లో..

జనసేన నుంచి ఇద్దరు మేయర్లు

- ముగ్గురు చైర్మన్ అభ్యర్థులు ఖరారు
- అభ్యర్థుల పేర్లను అధికారికంగా ఖరారు
- మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం వేదికగా
- శ్రీకాకుళం అభ్యర్థిగా డాక్టర్ దానేటి రాధా రాణి
- కాకినాడ మేయర్ స్థానానికి శ్రీమతి ఆకుల భవాని



అమరావతి, నవంబర్ 15, అనంతజనశక్తి న్యూస్

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం వేదికగా వివిధ స్థానిక సంస్థల మేయర్, చైర్మన్ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థుల పేర్లను అధికారికంగా ఖరారు చేశారు. ఇందులో భాగంగా రెండు మేయర్, మూడు చైర్మన్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు.శ్రీకాకుళం కార్పొరేషన్ మేయర్ అభ్యర్థిగా డాక్టర్ దానేటి రాధా రాణిని ఎంపిక చేయగా, కాకినాడ మేయర్ స్థానానికి శ్రీమతి ఆకుల భవానిని అభ్యర్థిగా ప్రకటించారు. అలాగే రాజాం చైర్‌పర్సన్‌గా శ్రీమతి బనిశెట్టి సౌజన్య లత, భీమవరం చైర్‌పర్సన్ అభ్యర్థిగా డాక్టర్ చుండూరి మల్లేశ్వరి పేర్లతో పాటు తాడేపల్లిగూడెం చైర్మన్‌గా శ్రీ పాలూరు వెంకటేశ్వర రావు పేర్లను జనసేన పార్టీ అధికారికంగా వెల్లడించింది.

రూ.30 వేల కోట్ల సాయం చేయండి

- ప్రధాని మోదీతో సీఎం రేవంత్ భేటీ
- కరువుపై మోదీకి రేవంత్ నివేదిక
- రూ.30 వేల కోట్ల సాయం కోరిన సీఎం
- తుమ్మిడిహెట్టికి అనుమతులు కోరిన రేవంత్
- సాగర్ ప్రాజెక్టులపై కీలక విజ్ఞప్తులు
- గోదావరి-కావేరి లింక్‌పై ప్రతిపాదన
- జలాల్లో 50 శాతం వాటా డిమాండ్
- గ్లోబల్ సమ్మిట్‌కు మోదీకి ఆహ్వానం
- ఖేలో ఇండియా ప్రారంభోత్సవానికి పిలుపు





హైదరాబాద్, నవంబర్ 15, అనంత జనశక్తి న్యూస్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఢిల్లీ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో కీలక సమావేశం నిర్వహించారు. ఆదివారం ఢిల్లీలోని ప్రధాని నివాసం లోక్ కల్యాణ్ మార్గ్‌లో జరిగిన ఈ భేటీలో రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి కూడా పాల్గొన్నారు. తెలంగాణలో నెలకొన్న వర్షా భావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన కరువు, సాగునీటి ప్రాజెక్టులకు అనుమతులు, కేంద్ర నిధుల కేటాయింపు వంటి అంశాలను ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర అవసరాలను వివరిస్తూ పలు కీలక వినతులు సమర్పించారు. ముఖ్యంగా రైతులను ఆదుకోవడంతో పాటు కరువు నివారణ చర్యల కోసం కేంద్రం నుంచి రూ.30 వేల కోట్ల తక్షణ ఆర్థిక సాయం అందించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

5లో..

పథకాలు, అభివృద్ధి పనులుతోనే ఈ విజయం

- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్

2లో..

- ఎన్డీయే కూటమి ప్రభుత్వ పాలన భేష్
- యాక్సెస్ ఈక్వాలిటీ ఇండెక్స్ లో
- జాతీయ స్థాయిలో ఏపీ రాష్ట్రం రెండో స్థానం



వచ్చే ఏడాది దావోస్‌లో చూసుకుందాం

- చంద్రబాబు 'మసాలా' వ్యాఖ్యలపై
- విజయ్ పార్టీ టీవీకే ఆగ్రహం
- వ్యాఖ్యలు చంద్రబాబు స్థాయికి తగవు
- తమను తక్కువ చేసినట్లు మాట్లాడారని మండిపాటు

విశాఖపట్నం, నవంబర్ 15, అనంతజనశక్తి న్యూస్

విశాఖపట్నంలో నిర్వహించిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన 'మసాలా' వ్యాఖ్యలు ఇప్పుడు ఏపీ, తమిళనాడు మధ్య పారిశ్రామిక, రాజకీయ చర్చకు దారితీశాయి. తమ రాష్ట్రంపై చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను సీఎం జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని అధికార తమిళగ వెట్రి కళగం (టీవీకే) తీవ్రంగా తప్పుబట్టింది. పెట్టుబడులు, ఉద్యోగ కల్పనలో ఎవరు ముందున్నారో దావోస్ వేదికగా జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సు 2027లో తేల్చుకుందామంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి టీవీకే బహిరంగ సవాల్ విసిరింది.

2లో..

అన్నమయ్య జిల్లాలో ఇరువర్గాల మధ్య ఘర్షణలు

- పేమడపల్లి నుంచి నామినేషన్
- వేసేందుకు రెండు వర్గాలు ప్రయత్నించాయి
- కర్రలు, రాళ్లతో దాడులకు పాల్పడ్డారు

2లో..



కూటమి విజయమే లక్ష్యం

- స్థానిక సంస్థల రెండో విడత ఎన్నికలు
- బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్
- గతంలో సాధించిన విజయాలను పునరావృతం
- సమాయత్తమవుతున్నాం
- కూటమికి ప్రజలు మద్దతు ఇచ్చారని వెల్లడి

5లో..


అమరావతి, నవంబర్ 15, అనంతజనశక్తి న్యూస్

స్థానిక సంస్థల రెండో విడత ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యమని ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ స్పష్టం చేశారు. గతంలో సాధించిన విజయాలను పునరావృతం చేసేలా ఈ ఎన్నికలకు సమాయత్తమవుతున్నామని తెలిపారు. ఆదివారం రాజధాని అమరావతిలో ఆయన మాట్లాడుతూ.. 2024 అసెంబ్లీ ఎన్నికలతోపాటు ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి ప్రజలు మద్దతు ఇచ్చారని అన్నారు. ఈ మద్దతు ఈసారి కూడా కొనసాగుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు.

వాయుగుండంగా అల్పపీడనం

- ఉత్తరాంధ్రలో భారీ వర్షా లు కురిసే ఛాన్స్
- రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరిక
- మంగళవారం నాటికి తీవ్ర తుఫాన్‌గా మారే చాన్స్
- తీర ప్రాంతాల్లో సముద్రం అల్లకల్లోలంగా

2లో..



అమరావతి, నవంబర్ 15, అనంతజనశక్తి న్యూస్


బంగాళాఖాతంలో వాతావరణం వేగంగా మారుతోంది. అక్కడ ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారింది. ప్రస్తుతం ఈ వాయుగుండం అండమాన్ దీవులకు 700 కిలోమీటర్లు, చెన్నైకి 860 కిలోమీటర్లు, విశాఖపట్నానికి 1040 కిలోమీటర్లు, ఒడిశాలోని గోపాల్‌పూర్‌కు 1160 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది.

శ్రీవేంకటేశ్వర స్వామి చిత్రాన్ని గీసిన తొలి చిత్రకారుడు మృతి!

- ప్రముఖ చిత్రకారుడు శ్రీనివాసన్
- తమిళనాడు రాష్ట్రం తూత్తుకుడి జిల్లా కోవిల్‌పట్టి

2లో..

- వయోభారంతో తుదిశ్వాస విడిచారు



మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తిపోయడం అసాధ్యం

- నిపుణులు స్పష్టంగా తేల్చిచెప్పారు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి
- బ్యారేజీల పునాదుల రూపకల్పనలో, నిర్మాణంలో లోపాలు
- పర్యావరణ అనుమతుల్లో జాప్యం తొలగించాలి
- మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ సహకారానికి వినతి
- మోదీ వద్ద ప్రస్తావించిన అంశాలపై క్లారిటీ

5లో..



హైదరాబాద్, నవంబర్ 15, అనంత జనశక్తి న్యూస్

తెలంగాణలో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల అనుమతులు, నిధుల విషయంలో కేంద్రం ప్రత్యేక చొరవ చూపాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి ఆదివారం ఉదయం ప్రధానమంత్రి నరేంద్ర మోదీని న్యూఢిల్లీలో కలిసిన అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. ఆయా ప్రాజెక్టుల పురోగతి, వాటికి అవసరమైన అనుమతులు, నిధుల వివరాలను ప్రధానికి అందజేసినట్లు తెలిపారు.



జనసేన నుంచి ఇద్దరు మేయర్లు

(మొదటి పేజీ తరువాయి)

ఈ ప్రకటనతో ఆయా ప్రాంతాల్లో పార్టీ శ్రేణులు, అభ్యర్థుల్లో ఉత్సాహం నెలకొంది. రాబోయే ఎన్నికల్లో ఈ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ నేతలు సమన్వయంతో ముందుకు సాగాలని నిర్ణయించారు. స్థానిక సంస్థల ఎన్నికల పోరులో విజయం సాధించడమే ధ్యేయంగా జనసేన అధిష్టానం ఈ అభ్యర్థుల ఎంపికను వ్యూహాత్మకంగా పూర్తి చేసింది.

పార్టీ బలోపేతానికి, ప్రజలకు మరింత చేరువ కావడానికి ఈ పదవుల కేటాయింపు ఎంతో దోహదపడుతుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఖరారైన అభ్యర్థులు అందరూ తమ ప్రాంతాల్లోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం, అభివృద్ధి కార్యక్రమాల వేగవంతం కోసం కృషి చేయాలని పార్టీ అధినేత దిశానిర్దేశం చేశారు. ఎన్నికల సమయానికి తగినట్లుగా ప్రణాళికలు రూపొందించుకుని ముందుకు వెళ్లాలని నేతలకు సూచించారు.

అన్నమయ్య జిల్లాలో ఇరువర్గాల మధ్య ఘర్షణలు



అమరావతి, నవంబర్ 15, అనంత జనశక్తి న్యూస్

ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీ ఎన్నికల వేడి మొదలైపోయింది. ఏపీలో గ్రామ పంచాయతీ ఎన్నికల నగారా మోగిన విషయం తెలిసిందే. నవంబర్ 15వ తేదీ నుంచి నామినేషన్లు స్వీకరించడం జరిగింది. కొన్ని గ్రామాల్లో సర్పంచ్ పదవులు ఏకగ్రీవం అవుతున్నాయి. దీనికోసం ప్రభుత్వం లక్షల్లో ప్రోత్సాహం కూడా ప్రకటించింది. అయితే నామినేషన్ల ప్రక్రియ రోజునే కొన్నిచోట్ల ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.

నామినేషన్ల దాఖలు చేసే సమయంలో అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం శిబ్యాలలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. పేమడపల్లి నుంచి నామినేషన్ వేసేందుకు రెండు వర్గాలు ప్రయత్నించాయి. ఇరు వర్గాలు కర్రలు, రాళ్లతో దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటనలో కొంతమంది గాయాలుపాలయ్యారు. దీంతో పోలీసులు అప్రమత్తమై అక్కడకు చేరుకున్నారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. పోలీసులు పెద్ద ఎత్తున మోహరించి.. ఇరు వర్గాలకు చెందిన కొంతమందిని అదుపులోకి తీసుకున్నారు. మళ్లీ ఘర్షణలు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు.

నామినేషన్ల ప్రక్రియ ఎప్పటి వరకు జరుగుతుందంటే.?

ఎన్నికల్లో భాగంగా తొలి విడతలో అనంతపురం, కర్నూలు జిల్లాల్లోని పలు మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయి. దీనికి సంబంధించి అధికారులు ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని కళ్యాణ దుర్గం, అనంతపురం రెవెన్యూ డివిజన్ల పరిధిలోని 13 మండలాల్లోనూ, కర్నూలు జిల్లాలోని ఆదోని, పత్తికొండ డివిజన్ల పరిధిలోని 8 మండలాల్లోని ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థులు నవంబర్ 17వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు ప్రక్రియ సాగింది. 18వ తేదీన నామినేషన్లు పరిశీలించ ఉంటుంది. 21వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు వెనక్కి తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. అనంతరం అదే రోజు అభ్యర్థుల ఫైనల్ జాబితాను కూడా ప్రకటిస్తారు.

శ్రీవేంకటేశ్వర స్వామి చిత్రాన్ని గీసిన


తొలి చిత్రకారుడు మృతి!

అమరావతి, నవంబర్ 15, అనంత జనశక్తి న్యూస్

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామి చిత్రాన్ని గీసి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ప్రముఖ చిత్రకారుడు శ్రీనివాసన్ కన్నుమూశారు. తమిళనాడు రాష్ట్రం తూత్తుకుడి జిల్లా కోవిల్‌పట్టికి చెందిన ఆయన.. వయోభారంతో తుదిశ్వాస విడిచారు. ఆయన వయస్సు 86 సంవత్సరాలు. శ్రీనివాసన్ గీసిన శ్రీవేంకటాచలపతి చిత్రం దశాబ్దాలుగా భక్తుల ఇళ్లలో, దుకాణాల్లో, క్యాలెండర్లలో కనిపిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందింది.

1970లో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు శ్రీవేంకటేశ్వర స్వామి మూలవిరాట్టు చిత్రాన్ని గీయించేందుకు ఆసక్తి ఉన్న చిత్రకారుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించారు. ఇందుకోసం ఒక వార్తాపత్రికలో ప్రకటన ఇచ్చారు. ప్రముఖ చిత్రకారుడు ఓవిమామణి కొండైరాజు వద్ద చిత్రకళను అభ్యసించిన శ్రీనివాసన్ దరఖాస్తు చేసుకున్నారు. ఆయన ప్రతిభను పరిగణనలోకి తీసుకున్న టీటీడీ అధికారులు తిరుమలకు రావాలని ఆహ్వానిస్తూ లేఖ పంపించారు. అయితే ఆ సమయంలో శ్రీనివాసన్‌కు అనూహ్యంగా తట్టు వ్యాధి సోకడంతో టీటీడీ నిర్ణయించిన తేదీకి తిరుపతికి వెళ్లలేకపోయారు. ఆరోగ్యం మెరుగుపడిన తర్వాత దేవస్థానం పంపిన లేఖతో తిరుమలకు చేరుకున్న ఆయన.. తనకు ఎదురైన అనారోగ్య సమస్యలను అధికారులకు వివరించారు. గర్భగుడి సమీపంలో కూర్చొని స్వామివారి చిత్రాన్ని గీసేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. ఇందుకోసం కొంతకాలం ప్రయత్నించిన అనంతరం ఆయనకు టీటీడీ నుంచి అనుమతి లభించింది.

శ్రీనివాసన్‌కు స్వామివారి మూలవిరాట్టుతో పాటు ఆభరణాలను చిత్రించే అవకాశం కల్పించారు. ఆభరణాల తో అలంకరించిన రూపంతో పాటు, ఆభరణాలు లేని స్వామివారి రూపాన్ని కూడా చిత్రించేందుకు అరరోజు సమయం కేటాయించినట్లు సమాచారం. గర్భగుడి సమీపంలో కూర్చొని స్వామివారి రూపాన్ని నిశితంగా పరిశీలిస్తూ ఆయన ఈ చిత్రాలను రూపొందించారు. కొండైరాజు గురుకులంలో శిక్షణ పొందిన ప్రతి శిష్యుడికీ తనదైన ప్రత్యేక చిత్రకళా శైలి ఉండేది. ఆ చిత్రకళా సంప్రదాయానికి చెందిన శ్రీనివాసన్ తన ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. ఆయన గీసిన తిరుమల శ్రీవేంకటాచలపతి చిత్రం విశేషంగా ప్రాచుర్యం పొందింది. శ్రీనివాసన్ రూపొందించిన ఈ చిత్రాన్ని శివకాశికి చెందిన ప్రింటర్స్ ముద్రించి విస్తృతంగా ప్రచారంలోకి తీసుకొచ్చారు. అనంతరం క్యాలెండర్ల రూపంలోనూ అందుబాటులోకి వచ్చింది. అలా ఆయన గీసిన స్వామివారి చిత్రం ప్రపంచవ్యాప్తంగా అనేక ఇళ్లలో, దుకాణాల్లో భక్తుల పూజా మందిరాల్లో కనిపించే ప్రసిద్ధ చిత్రంగా మారింది. శ్రీవేంకటేశ్వర స్వామి రూపాన్ని తన కుంచెతో అద్భుతంగా ఆవిష్కరించి లక్షలాది మంది భక్తుల హృదయాల్లో స్థానం సంపాదించిన శ్రీనివాసన్ మరణంతో చిత్రకళా రంగంలో విషాదం నెలకొంది. ఆయన గీసిన స్వామివారి చిత్రం మాత్రం భక్తుల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోనుంది.



గిరిజనులను గత ప్రభుత్వాలు

పట్టించుకోలేదు

(మొదటి పేజీ తరువాయి)

గత ప్రభుత్వాలు గిరిజనుల సమస్యలను సరిగా అర్థం చేసుకోలేదని, వారి సంక్షేమాన్ని కూడా తగిన స్థాయిలో పట్టించుకోలేదని విమర్శించారు.

మహారాష్ట్రలోని గడ్చిరోలిలో నిర్వహించిన కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ఉన్న గిరిజన వర్గాల సభ్యులతో ప్రధాని మోడీ వర్చువల్‌గా మాట్లాడారు. గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా 151వ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు తమ అనుభవాలను ప్రధాని మోడీతో పంచుకున్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా తమ జీవితాల్లో వచ్చిన మార్పులను వివరించారు.

గుజరాత్‌లోని భరూచ్ జిల్లాకు చెందిన నేత్రాంగ్ తాలూకాలోని హతకుండి గ్రామానికి చెందిన వజీర్‌తో ప్రధాని మోడీ మాట్లాడారు. న్యూ గుజరాత్ ప్యాటర్న్ యోజన ద్వారా వెదురుతో ఉత్పత్తులు తయారు చేసే విషయంలో శిక్షణ పొందినట్లు వజీర్ తెలిపారు. 2004లో ఈ శిక్షణ తీసుకున్నానని, అనంతరం పీఎంజన్‌మన్ పథకంలోని పలు కార్యక్రమాల ద్వారా ప్రయోజనం పొందానని ప్రధానికి వివరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ బ్రిటిష్ పాలన కాలంలో వెదురును చెట్టుగా పరిగణిస్తూ అమలు చేసిన నిబంధనలను ప్రస్తావించారు. బ్రిటిష్ పాలకులు వెదురును 'చెట్టు'గా వర్గీకరించారని, దానిని నరికితే జైలుకు పంపే పరిస్థితి ఉండేదని ప్రధాని పేర్కొన్నారు.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాతే ఆ నిబంధనలను తొలగించాల్సి ఉండేదని, అయితే గత ప్రభుత్వాల్లో ఉన్న కొందరు గిరిజనుల సమస్యలను అర్థం చేసుకోలేదని, వారి సంక్షేమాన్ని కూడా పట్టించుకోలేదని మోడీ విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ చట్టపరమైన అడ్డంకులను తొలగించి వెదురుపై గిరిజనులకు పూర్తి హక్కులు కల్పించిందని తెలిపారు.



మహారాష్ట్రలోని యవత్మాల్ జిల్లాకు చెందిన పీఎంజన్‌మన్ పథకం లబ్ధిదారు కృష్ణ నాగోరావు టేకా కూడా ప్రధాని మోడీతో మాట్లాడారు. ప్రభుత్వ సహాయం అందకముందు తమ కుటుంబం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొందని ఆయన తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో ఇంట్లో నివసించడం చాలా కష్టంగా ఉండేదని, ఇతర సమస్యలతో ఇబ్బందులు పడేవాళ్లమని చెప్పారు. అయితే పీఎంజన్‌మన్ పథకం కింద తమ కుటుంబానికి పక్కా ఇల్లు, మరుగుదొడ్డి, ఇతర ప్రాథమిక సదుపాయాలు అందాయని తెలిపారు. ఈ సౌకర్యాల వల్ల తమ జీవితంలో పెద్ద మార్పు వచ్చిందని ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలిపారు.

దీనిపై స్పందించిన ప్రధాని, పీఎంజన్‌మన్ మిషన్ ద్వారా గిరిజన కుటుంబాల జీవితాల్లో మార్పు రావడం సంతోషకరమని అన్నారు. అభివృద్ధి గ్రామాలకు చేరుకోవడంతో పాటు గిరిజన సమాజాలు తమ సాంస్కృతిక వారసత్వంతో అనుబంధాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

హైదరాబాద్ విద్యార్థితో ప్రధాని మోడీ సంభాషణ

హైదరాబాద్‌కు చెందిన సబావత్ అన్వేష్ అనే విద్యార్థి కూడా ఈ కార్యక్రమంలో ప్రధాని మోడీతో మాట్లాడారు. పీఎం శ్రీ స్కూల్స్ కార్యక్రమాన్ని తీసుకురావడం ద్వారా విద్యార్థులకు ఉన్నత విద్యలో ముందుకు వెళ్లేందుకు అవకాశాలు పెరుగుతున్నాయని ఆయన తెలిపారు. పీఎం శ్రీ అంటే ప్రధాన్ మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా కార్యక్రమం. ఈ పథకం విద్యా రంగంలో మౌలిక సదుపాయాలు, నాణ్యమైన విద్యను మెరుగుపరచడంపై దృష్టి సారిస్తోంది.

రూ.3,000 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులకు శ్రీకారం

జన్‌జాతీయ గౌరవ్ దివస్ సందర్భంగా ప్రధాని మోడీ సుమారు రూ.3,000 కోట్ల విలువైన 246 అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా గిరిజన సమాజాలకు సంబంధించి విద్య, ఆరోగ్యం, జీవనోపాధి అవకాశాలు, సామాజిక మౌలిక సదుపాయాలను బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మొత్తం ప్రాజెక్టుల్లో ప్రధాని మోడీ 173 కార్యక్రమాలను ప్రారంభించారు. వాటిలో ముఖ్యమైనవి:

గిరిజన విద్యార్థుల కోసం 38 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్

పీఎంజన్‌మన్ కింద 100 మల్టీ పర్పస్ సెంటర్లు

పీఎంజన్‌మన్, ధర్తీ ఆబా జన్‌జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ కింద ఇతర అభివృద్ధి కార్యక్రమాలు

గిరిజన సంస్కృతి, చరిత్ర పరిరక్షణకు ప్రాధాన్యం

అరుణాచల్ ప్రదేశ్ రాజధాని ఇటానగర్‌లో ట్రైబల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ భవనంను కూడా ప్రారంభించారు.

అదేవిధంగా మిజోరంలోని ఐజ్వాల్‌లో రోపుయిలియాని ట్రైబల్ ఫ్రీడమ్ ఫైటర్ మ్యూజియంను ప్రారంభించారు.

ఈ ప్రాజెక్టుల ప్రధాన ఉద్దేశం గిరిజన సంస్కృతి, చరిత్ర, వారసత్వాన్ని పరిరక్షించడం.

కొత్త ఏకలవ్య పాఠశాలలు, మార్కెటింగ్ కేంద్రాలు

గిరిజన పిల్లలకు నాణ్యమైన విద్యను మరింత విస్తరించేందుకు 19 కొత్త ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ప్రధాని శంకుస్థాపన చేశారు.

అలాగే గిరిజన ఉత్పత్తిదారులకు మార్కెట్ అవకాశాలు పెంచేందుకు 12 ట్రైబల్ మల్టీ పర్పస్ మార్కెటింగ్ సెంటర్లకు కూడా శంకుస్థాపన చేశారు.


ఇవే కాకుండా పీఎంజన్‌మన్, ధర్తీ ఆబా జన్‌జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ కింద మరో 42 ప్రాజెక్టులు కూడా శంకుస్థాపన కార్యక్రమంలో భాగమయ్యాయి.

దేశవ్యాప్తంగా నవంబర్ 1 నుంచి 15 వరకు నిర్వహించిన జన్‌జాతీయ గౌరవ్ పఖ్వాడా ముగింపు సందర్భంగా ఈ కార్యక్రమం జరిగింది. భారత చరిత్రలో గిరిజన సమాజాల పాత్రను గుర్తించడం, వారి స్వాతంత్ర్య పోరాటాలను స్మరించుకోవడం, గిరిజనుల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా నిలిచింది.

పథకాలు, అభివృద్ధి పనులుతోనే ఈ విజయం

అమరావతి, నవంబర్ 15, అనంతజనశక్తి న్యూస్

యాక్సెస్ ఈక్వాలిటీ ఇండెక్స్ ర్యాంకింగ్ 2026లో జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెండో స్థానాన్ని దక్కించుకోవడం ఎంతో గర్వకారణమని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. పెద్ద రాష్ట్రాల్లో మొదటి స్థానం.. ఓవరల్‌గా రెండో స్థానంలో మన రాష్ట్రం నిలవడానికి సీఎం చంద్రబాబు నాయుడి పనితీరే కారణమని చెప్పారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వ పనితీరుకు ఈ ర్యాంక్ కొలమానంగా నిలుస్తోందని అభివర్ణించారు. ఆదివారం రాజధాని అమరావతిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులుతోనే ఈ విజయం సాకారమైందని పేర్కొన్నారు. ప్రాథమిక సౌకర్యాలు, హెల్త్ కేర్, ఎడ్యుకేషన్, సామాజిక భద్రత, సత్వర న్యాయం అనే ఐదు ప్రాధమిక అంశాలు ఆధారంగా



ఓపీ జిందాల్‌కు చెందిన సెంటర్ ఫర్ న్యూ ఎకానామిక్ స్టడీస్ వారు ఈ ర్యాంకింగ్ ఇచ్చారని సోదాహరణంగా వివరించారు. సామాజిక భద్రత పరంగా 0.69 పాయింట్లతో దేశంలోనే తొలి స్థానంలో మన రాష్ట్రం నిలిచిందని కె.పట్టాభిరామ్ తెలిపారు. సమాజంలో అట్టడుగు వర్గాల వారికి సైతం సంక్షేమ ఫలాలు, న్యాయం అందినప్పుడే ఇలాంటి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. గొడ్డలి పార్టీ హయంలో న్యాయం అనేది సామాన్యులకు అందనంత దూరంలో ఉండేదని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రతీ ఒక్కరికి న్యాయం, సామాజిక భద్రత దొరుకుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. నో అడ్మిషన్స్ బోర్డులు కనిపించే స్థాయికి ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దామని గుర్తు చేశారు. సామాజిక భద్రత, సంక్షేమంలో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ సాధించిన ప్రగతి ఏంటో చెప్పాలి? అని ఆ పార్టీ నేతలను డిమాండ్ చేశారు.

అమ్మ ఒడి, పింఛన్లు, అన్న క్యాంటీన్లు ఇలా అనేక పథకాలకు కోత పెట్టి ప్రజలను మోసం చేశారంటూ వైఎస్ జగన్‌పై కొమ్మారెడ్డి పట్టాభిరామ్ నిప్పులు చెరిగారు. వాక్ స్వాతంత్ర్యం లేకుండా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన జగన్ ఇవాళ ఏఈఐ ర్యాంకింగ్స్‌పై మాట్లాడటం సిగ్గు చేటు అని మండిపడ్డారు. సొంత చెల్లి, తల్లికి న్యాయం చేయని జగన్ ఇవాళ న్యాయం, సామాజిక భద్రత గురించి మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని అసహనం వ్యక్తం చేశారు. స్పైడర్ మూవీలో విలన్ మాదిరి ప్రజలను ఏడిపించడమే వైఎస్ జగన్ పనిగా మారిందని వ్యంగ్యంగా అన్నారు. ప్రజల ముఖంలో చిరునవ్వు పెరిగే కొద్ది జగన్మోహన్ రెడ్డికి క్రెడిట్ చోరీ డిసీజ్ పెరిగిపోతుందని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఎద్దేవా చేశారు.

వచ్చే ఏడాది దావోస్‌లో చూసుకుందాం

(మొదటి పేజీ తరువాయి)

తమిళనాడు నుంచి పరిశ్రమల తరలింపు అంశంపై మీడియా అడిగిన ప్రశ్నకు సీఎం చంద్రబాబు బదులిస్తూ..''మీకు 'మసాలా' కావాలి, మాకు మాత్రం ఫలితాలు కావాలి'' అని చమత్కరించారు. పెట్టుబడుల విషయంలో రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ సహజమని, అనుకూలమైన పరిస్థితులు ఎక్కడ ఉంటే అక్కడికే పెట్టుబడుదారులు వెళతారని చంద్రబాబు అన్నారు. పారిశ్రామికంగా పునాది బలపడే వరకే ప్రారంభంలో ఇచ్చే రాయితీలు అవసరమని, ఆ తర్వాత వాటిని క్రమంగా తగ్గిస్తామని చెప్పారు. కూటమి ప్రభుత్వ పారిశ్రామిక విధానాల వల్ల రాష్ట్రానికి రూ.లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని వివరించారు.

అయితే, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చేసిన ఈ వ్యాఖ్యలపై తమిళనాడులోని అధికార టీవీకే తీవ్ర అభ్యంతరం తెలిపింది. ఇలాంటి వ్యాఖ్యలు ఆయన స్థాయికి తగవని టీవీపీ జాతీయ అధికార ప్రతినిధి, సీనియర్ లాయర్ సత్యకుమార్ స్పష్టం చేశారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌లను ఉద్దేశించి ఆయన సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా ఓ సుదీర్ఘ ప్రకటన విడుదల చేశారు.

మాది ఆత్మగౌరవం.. తమిళ అస్తిత్వం

''తమిళనాడు ప్రజలను తక్కువ అంచనా వేయకండి.. మేము జ్ఞానం, విద్య, సాంకేతిక పురోగతిని మా అభివృద్ధికి మూలస్తంభాలుగా భావిస్తాం... మా నైపుణ్యం



కలిగిన మానవ వనరులు, వ్యాపార దక్షత, బలమైన పారిశ్రామిక వ్యవస్థ తరతరాలుగా నిర్మించుకున్న పునాదులే తప్ప 'మసాలా' కాదు... బీజేపీతో మీ పొత్తు మీకు రాజకీయ ప్రయోజనాలను అందించొచ్చు. కానీ తమిళనాడు బలం ఇక్కడి ప్రజలు, వారి సామర్థ్యాలు, అభివృద్ధి పట్ల నిబద్ధతపై ఆధారపడి ఉంది.. ముఖ్యంగా సమాఖ్య స్ఫూర్తి , రాష్ట్ర స్వయంప్రతిపత్తి, రాష్ట్ర హోదా, ఆత్మగౌరవం, తమిళ అస్తిత్వం మా ప్రధాన బలాలు.

పాలన కొత్త అయినప్పటికీ ముఖ్యమంత్రి దళపతి విజయ్ నేతృత్వంలోని మా ప్రభుత్వం పెట్టుబడులను ఆకర్షించడానికి, నాణ్యమైన ఉద్యోగాలను సృష్టించడానికి మరియు అంతర్జాతీయ స్థాయిలో తమిళనాడు ప్రతిష్ఠను మరింత బలోపేతం చేయడానికి కృతనిశ్చయంతో ఉంది... 2027 జనవరిలో దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో ఆయన పాల్గొననున్న నేపథ్యంలో నా సవాల్ ఇదే: సాధించిన పెట్టుబడులు, అమలు చేసిన ప్రాజెక్టులు, సృష్టించిన ఉద్యోగాల విషయంలో మనం పోటీ పడదాం.. ఆయన నాయకత్వంలో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ కంటే ఎక్కువ పెట్టుబడులను ఆకర్షించగలదని నాకు పూర్తి నమ్మకం ఉంది. 2027 జనవరిలో ఫలితాలే సమాధానం చెబుతాయి.

2027 జనవరిలో జరిగే దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సు నాటికి ఏ రాష్ట్రం ఎన్ని పెట్టుబడులు సాధించింది, ఎంతమందికి ఉపాధి కల్పించిందో స్పష్టమైన లెక్కలతో చూసుకుందామని సత్యకుమార్ సవాల్ చేశారు. విజయ్ నాయకత్వంలో తమిళనాడును దేశంలోనే పెట్టుబడుల ఆకర్షణలో అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యంగా సరికొత్త పారిశ్రామిక విధానాలతో ముందుకు వెళుతున్నామని తెలిపారు.

తమిళనాడు ఆత్మగౌరవం, సమాఖ్య స్ఫూర్తి, పెరియార్, అన్నాదురైల సామాజిక న్యాయ సిద్ధాంతాలపై ఆధారపడి నడుస్తుందని ఆయన పేర్కొన్నారు. తిరుక్కురళ్‌ను ఉటంకిస్తూ, తాము సిద్ధాంతాలపై రాజీపడే ప్రసక్తే లేదని, బీజేపీతో ఎలాంటి పొత్తులు లేకుండానే అభివృద్ధి సాధిస్తామని స్పష్టం చేశారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సినీ ప్రస్థానం మద్రాసుతో ముడిపడి ఉండటం, ఎంజీఆర్‌తో ఆయన కున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. మాటలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో వచ్చే పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన ఫలితాల ఆధారంగానే ఎవరు ముందో తేల్చుకుందామని టీవీకే స్పష్టం చేసింది.

వాయుగుండంగా అల్పపీడనం

(మొదటి పేజీ తరువాయి)

వాతావరణ శాఖ అంచనాల ప్రకారం.... ఈ వాయుగుండం రేపు (సోమవారం) తుపానుగా రూపాంతరం చెందుతుంది. ఆ తర్వాత ఎల్లుండి (మంగళవారం) నాటికి పశ్చిమమధ్య బంగాళాఖాతంలోకి ప్రవేశించి 'తీవ్ర తుపాను'గా బలపడే అవకాశం ఉంది. అనంతరం ఇది దిశ మార్చుకుని ఉత్తరాంధ్ర తీర ప్రాంతానికి చేరుకునే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ తీవ్ర తుఫాన్ ప్రభావం ఉత్తరాంధ్ర జిల్లాలపై ఎక్కువగా ఉండనుంది. దీని కారణంగా గురు, శుక్రవారాల్లో ఉత్తరాంధ్ర వ్యాప్తంగా బలమైన ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. తీర ప్రాంతాల్లో సముద్రం

అల్లకల్లోలంగా మారే ప్రమాదం ఉన్నందున మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని యంత్రాంగం హెచ్చరికలు జారీ చేసింది.

తుఫాన్ ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. "తుపాను ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు, రైతులు తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి" అని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ, ఆర్టీజీఎస్ సీఈవో ప్రఖర్ జైన్ సూచించారు. పాలాల్లో కోతకు వచ్చిన పంటలు తడిసిపోకుండా రైతులు తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరుతున్నారు.

అనంత జనశక్తి
జనం కోసమే మా అక్షరం

నకిలీ కోర్టు ఉత్తర్వులతో పరేషాన్!



శ్రీనగర్‌కు చెందిన 12వ తరగతి విద్యార్థి(17 ఏండ్లు) ఎక్స్(ఇదివరకటి ట్విట్టర్) ప్లాట్‌ఫామ్‌కు నకిలీ సోషల్ మీడియా నోటీసులను పంపినట్టు ఈ నెల 6న ఢిల్లీ హైకోర్టులో జరిగిన విచారణలో వెల్లడైంది. ఢిల్లీ పోలీసుల పేరుతో జారీ చేసినట్టు కనిపిస్తున్న ఆ నోటీసులు నకిలీవని తమ అంతర్గత విచారణలో తేలిందని ఎక్స్ సంస్థ కోర్టుకు తెలియచేసింది. ఢిల్లీ పోలీసుల గుర్తింపును ఒక అపరిచిత వ్యక్తి మోసపూరితంగా ఉపయోగించుకొని ఇంటర్నెట్ ఫ్రీడమ్ ఫౌండేషన్(ఐఎఫ్ఎఫ్), సాఫ్ట్‌వేర్ ఫ్రీడమ్ లా సెంటర్(ఎస్ఎఫ్ఎల్‌సీ)లకు చెందిన ఖాతాలను నిలిపివేయాలని కోరినట్టు ఎక్స్ కోర్టుకు తెలియచేసింది. ఆ నోటీసుల ఆధారంగా తాము ఖాతాలను నిరోధించలేదని ఎక్స్ స్పష్టం చేసింది.

ఐఎఫ్ఎఫ్, ఎస్ఎఫ్ఎల్‌సీ సంస్థలకు అందిన ఆ నకిలీ నోటీసులను ఢిల్లీ పోలీసు అధికారిగా నటించిన ఎవరో పంపారని పేర్కొంది. ఈ ఉత్తర్వుల వెనుక ఉన్న న్యాయవాది, బీజేపీ మాతృసంస్థ ఆర్ఎస్ఎస్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నట్టు ఎస్ఎఫ్ఎల్‌సీ పేర్కొంది. కాగా, ఎఫ్ఎఫ్ సంస్థ ఆర్ఎస్ఎస్‌కు లేఖ రాసినప్పటికీ ఎటువంటి స్పందన రాలేదు. మరోవైపు ఎస్ఎఫ్ఎల్‌సీ సంస్థ ఢిల్లీ పోలీసులను సంప్రదించగా తాము ఎటువంటి నోటీసులు జారీ చేయలేదని వారు స్పష్టం చేశారు. నకిలీ వ్యక్తిని గుర్తించేందుకు తాము కూడా ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేశామని ఎక్స్ తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. ఢిల్లీ పోలీసుకు చెందిన క్రైమ్ బ్రాంచ్ గుర్తు తెలియని వ్యక్తులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఫోర్జరీ ఘటనపై దర్యాప్తు చేపట్టింది.

నకిలీ కోర్టు ఉత్తర్వులు

ఇలా ఉండగా నకిలీ కోర్టు ఉత్తర్వులను ప్రచారం చేయడం ద్వారా వెబ్‌సైట్‌లను తొలగించిన రెండు ఉదంతాలను రాయిటర్స్ వార్తాసంస్థ వెలికి తీసింది. జూలై, సెప్టెంబర్ నెలల్లో ఇవి జరిగినట్టు తెలుస్తున్నది. అలహాబాద్ హైకోర్టు, రాజస్థాన్ హైకోర్టు పేరుతో జారీ అయినట్టు కనిపిస్తున్న ఆ ఉత్తర్వులు నకిలీవని ఆ సంస్థ గుర్తించింది. దీనిపై అలహాబాద్ హైకోర్టు రిజిస్ట్రీ విచారణ ప్రారంభించి, ఆ ఉత్తర్వు నకిలీదని నిర్ధారించి, ఈ నెల 6న పోలీసులకు ఫిర్యాదు చేసింది. రాయిటర్స్ కథనం ప్రకారం ఈ ఈమెయిల్‌స్‌ను పంపిన వ్యక్తులు తమను తాము ఆర్యన్ చౌదరి(రాజస్థాన్ హైకోర్టు అడ్వకేట్ఆన్‌రికార్డ్ అని చెప్పుకున్న వ్యక్తి), కార్తికేయ పాండే(ఆగస్టు 22న అలహాబాద్ హైకోర్టుకు చెందిన నకిలీ ఉత్తర్వును అధికారులకు పంపిన వ్యక్తి)గా పేర్కొన్నారు.

న్యాయమూర్తుల్లో ఆందోళన

కృత్రిమ మేధ(ఏఐ) ద్వారా రూపొందించిన న్యాయపరమైన ఉత్తర్వుల దుర్వినియోగం ప్రపంచవ్యాప్తంగా న్యాయమూర్తుల్లో ఆందోళనలను రేకెత్తించింది. జూలైలో ఉనికిలో లేని తీర్పులపై ఆధారపడిన ట్రిబ్యునల్ ఉత్తర్వులను భారత సుప్రీంకోర్టు రద్దు చేయగా ఇటీవల ఒక అమెరికా న్యాయమూర్తి కల్పిత న్యాయపరమైన తీర్పులను ఉపయోగించినందుకు న్యాయవాదులను అనర్హులుగా ప్రకటించారు. ఇదిలా ఉండగా పశ్చిమ రాజస్థాన్, ఉత్తర ఉత్తరప్రదేశ్ హైకోర్టు నుంచి వచ్చినట్టుగా భావిస్తున్న కోర్టు ఉత్తర్వుల కాపీలను ఈమెయిల్ ద్వారా జతచేసి, డజన్ల కొద్దీ వెబ్‌సైట్‌లను తొలగించాలని ఆదేశిస్తూ భారత టెలికమ్యూనికేషన్ల శాఖ జూలై 21, సెప్టెంబర్ 2 తేదీలలో ఉత్తర్వులను జారీచేయడం గమనార్హం.

రాజస్థాన్‌లోని సూరత్‌గఢ్‌లో ఇటీవల వెలుగుచూసిన మరో ఘటనలో పెరోల్‌పై జైలు నుంచి బయటకు వచ్చి షరతులను ఉల్లంఘించిన తన తండ్రిని కాపాడేందుకు కెనడాకు చెందిన ఒక ఐటీ ఇంజనీర్ నకిలీ పత్రాలతో న్యాయవ్యవస్థను మోసం చేయడానికి ప్రయత్నించాడు. ఆ టెకీ ఏఐని ఉపయోగించి రాజస్థాన్ హైకోర్టుకు చెందిన రాజ ముద్రలను యథాతథంగా ఫోర్జరీ చేశాడు. ఆ తర్వాత అతను అధికారిక పోర్టల్‌ను హ్యాక్ చేసి తాను తయారుచేసిన నకిలీ 30 రోజుల బెయిల్ ఉత్తర్వులను నేరుగా ప్రభుత్వ వ్యవస్థలోకి అప్‌లోడ్ చేశాడు. అయితే రిజిస్ట్రీలో తేడాలు అనుమానాలను రేకెత్తించడంతో వారి బండారం బయటపడింది. పంజాబ్‌లోని లూథియానాలో తండ్రీకొడుకులిద్దరూ అరెస్టు అయ్యారు.

మూడేండ్లలో మానవాళిని ఏఐ తుడిచిపెట్టేయగలదు: హింటన్

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మానవాళిని తుడిచిపెట్టేసి ప్రపంచాన్ని తన ఆధీనంలోకి తీసుకునే ప్రమాదం మూడేండ్లలోనే ఉన్నదని ఏఐ గాడ్ ఫాదర్, నోబెల్ బహుమతి గ్రహీత జెఫ్రీ హింటన్ హెచ్చరించారు. 'ఏఐ మనకంటే తెలివైనదిగా మారుతుందని, దాని గురించి కలవరపడవలసి ఉంటుందని నేను చెప్పుకొస్తున్నాను. ఇంతకుముందు దీనికి 10 ఏండ్లు పడుతుందని అనుకున్నాను. కానీ ఇప్పుడు 18 నెలల్లోనే జరిగే అవకాశం ఉన్నది. ఇది భయపెడుతున్నది' అని ఆయన చెప్పారు. మనుషులకు బదులు ఏఐ స్వయంగా నిర్ణయాలు తీసుకునే స్థితి రావచ్చునని తెలిపారు.

బెట్టింగ్ సైట్ల బ్లాక్ వ్యవహారం.. టెలికం కార్యదర్శికి పీఎంవో పిలుపు

నకిలీ కోర్టు ఉత్తర్వుల ఆధారంగా 100కు పైగా వెబ్‌సైట్‌లను తొలగించాలని ఆదేశించిన వ్యవహారంపై తమ ఎదుట హాజరై వివరణ ఇవ్వాలని ప్రధాని మోదీ కార్యాలయం టెలికమ్యూనికేషన్స్ కార్యదర్శి అమిత్ అగర్వాల్‌ను శనివారం కోరినట్టు అధికారులు తెలిపారు. కేవలం ఏఐ ఉత్తర్వులు చూసి వారీ చర్య తీసుకున్నారా? దీని వెనుక ఎవరిదైనా హస్త ముందా అని అధికారులు ఆరా తీస్తున్నారు.

చదివిస్తానని ఇంటికి తెచ్చి కడుపు చేసిన ఎమ్మెల్యే



జార్ఖండ్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యేపై లైంగిక దాడి కేసు నమోదైంది. తన ఇంట్లో పనిచేస్తున్న గిరిజన బాలిక (14)పై ఎమ్మెల్యే భూషణ్ బరా లైంగిక దాడికి పాల్పడి ఆమెను గర్భవతిని చేశాడని, ఈ విషయం ఎవరికైనా చెబితే ప్రాణం తీస్తానని బెదిరించాడన్న బాధితురాలి ఆరోపణలతో అతనిపై రాంచీలో పోక్సో కింద కేసు నమోదైంది.

బాధితురాలు ధుర్వా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, వైద్య పరీక్షల కోసం ఆమెను దవాఖానకు పంపించి, వాంగ్మూలం నమోదు చేశారు. శనివారం రాంచీలోని న్యాయమూర్తి ఎదుట బాలిక మరోసారి తన వాంగ్మూలాన్ని నమోదు చేసింది. ఈ ప్రక్రియను గోప్యంగా నిర్వహించారు. ఎమ్మెల్యేపై వచ్చిన ఆరోపణలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

చదువు పేరుతో రాంచీకి తీసుకొచ్చి..

బాలిక ఫిర్యాదు ప్రకారం.. ఈ ఏడాది మే నెలలో ఈమా బరా, జోసిమా ఖాఖా అనే ఇద్దరు మహిళలు చదువు, పాఠశాలలో అడ్మిషన్ ఇప్పిస్తామని చెప్పి బాలికను సిమ్‌డేగా నుంచి రాంచీకి తీసుకొచ్చారు. అయితే చదువు చెప్పించకుండా ఇంటి పనులు చేయించారని, శారీరకంగా, మానసికంగా వేధించారని ఆరోపించింది. ఆగస్టు 5న ఎమ్మెల్యే అధికారిక నివాసంలో తనపై లైంగిక దాడి జరిగిందని ఫిర్యాదులో పేర్కొంది. ఈ ఆరోపణలపై ఎమ్మెల్యేతో పాటు ఇద్దరు మహిళలపై పోక్సో, జువైనల్ జస్టిస్ చట్టాల కింద కేసు నమోదైంది.

బాలికను కిడ్నాప్ చేసి ఒత్తిడి చేశారంటూ మరో కేసు

ఇదిలా ఉండగా.. ఎమ్మెల్యేపై తప్పుడు ఆరోపణలు చేయాలని బాలికను కిడ్నాప్ చేసి ఒత్తిడి తెచ్చారంటూ ఆమె తాత మరో ఫిర్యాదు చేశారు. దిలీప్ తిర్కీ, యూట్యూబ్ చానెల్‌తో సంబంధం ఉన్న కంటెంట్ క్రియేటర్ అభిషేక్ భారతి మూడు రోజుల క్రితం తన మనవరాలిని అపహరించి, భయపెట్టి ఎమ్మెల్యేపై తప్పుడు ప్రకటనలు చేయించారని ఆరోపించారు. ఈ ఫిర్యాదుతో నవంబర్ 13న సిమ్‌డేగా జిల్లాలోని పకర్తాండ పోలీస్ స్టేషన్‌లో మరో ఎఫ్ఐఆర్ నమోదైంది. ఇద్దరిపై భారతీయ న్యాయ సంహిత, పోక్సో చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ రెండో కేసును సిమ్‌డేగా ఎస్పీ శ్రీకాంత్ ఎస్. ఖోత్రే ధ్రువీకరించారు. ఆరోపణలపై దర్యాప్తు చేస్తున్నామని, ఆధారాలను బట్టి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఎమ్మెల్యే అరెస్టుకు బీజేపీ డిమాండ్

మరోవైపు భూషణ్ బరా తనపై వచ్చిన ఆరోపణలను పూర్తిగా ఖండించారు. ఇవి అసత్యమైన, తప్పుదోవ పట్టించే ఆరోపణలని, రాజకీయ కుట్రలో భాగంగా కొందరు ఈ వ్యవహారాన్ని తెరపైకి తెచ్చారని పేర్కొన్నారు. ఫిర్యాదు చేయడంలో జరిగిన జాప్యాన్ని కూడా ప్రశ్నించారు. దర్యాప్తులో వాస్తవాలు బయటపడతాయని తెలిపారు.

ఈ వ్యవహారంపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. ఎమ్మెల్యే భూషణ్ బరాను వెంటనే అరెస్టు చేయాలని, బాధితురాలికి, ఆమె కుటుంబానికి భద్రత కల్పించాలని డిమాండ్ చేసింది. నిష్పక్షపాత దర్యాప్తు జరపాలని కోరింది. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ మౌనంగా ఉండటంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఆదిత్య సాహూ ప్రశ్నలు లేవనెత్తారు. ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, జేఎంఎం నాయకత్వం కూడా స్పందించాలని డిమాండ్ చేశారు. కాగా, దర్యాప్తు పూర్తయ్యే వరకు సంయమనం పాటించాలని కాంగ్రెస్ కోరింది.

రెండున్నరేళ్ల తర్వాత భర్త చెంతకు చేరిన తప్పిపోయిన భార్య!



థానె: ఇంటి నుంచి వెళ్లిపోయి రెండున్నరేళ్లుగా కుటుంబానికి దూరమైన ఓ మహిళను చాట్‌జీపీటీ సాయంతో అధికారులు కుటుంబ సభ్యుల చెంతకు చేర్చారు. గూగుల్ సెర్చ్, చాట్‌జీపీటీ వంటి డిజిటల్ సాధనాల సాయంతో ఆమె స్వస్థలాన్ని గుర్తించి, బంధువుల ఆచూకీ తెలుసుకున్నారు. మహారాష్ట్రలోని పర్భణి జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది.

45 ఏళ్ల జులేఖా ముఖీద్ షేక్ మానసిక వేదనతో ఇంటి నుంచి వెళ్లిపోయింది. అలా ముంబైకు చేరుకున్న ఆమెను కొలాబా పోలీసులకు ఒంటరిగా కనిపించింది. దీంతో ఆమెను తమ పరిరక్షణలోకి తీసుకున్న పోలీసులు.. ముంబైలోని కుర్లా మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు ఆదేశాల మేరకు 2024 ఏప్రిల్ 3న సింధుదుర్గ్ జిల్లాలోని పాందూర్‌లో ఉన్న సన్విత ఆశ్రమంలో చేర్పించారు.

ఈ క్రమంలో జీవన్ ఆనంద్ సంస్థ ట్రస్టీ కిసాన్ చౌరే, ఆయన బృందం జులేఖాతో తరచూ మాట్లాడి ఆమె కుటుంబ నేపథ్యానికి సంబంధించిన వివరాలను సేకరించారు. ఆమె చెప్పిన సమాచారాన్ని ఆధారంగా చేసుకుని గూగుల్ సెర్చ్, చాట్‌జీపీటీ వంటి డిజిటల్ సాధనాలను ఉపయోగించారు. చివరకు ఆమె స్వస్థలం మహారాష్ట్రలోని పర్భణి అని గుర్తించారు.

ఆ తర్వాత పర్భణిలోని నిర్భయ పోలీస్ స్క్వాడ్ సహకారంతో ఆమె బంధువులను సంప్రదించారు. రెండున్నరేళ్ల తర్వాత జులేఖా తన కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడారు. ఈ విషయం తెలుసుకున్న ఆమె భర్త ముఖీద్ షేక్ నవంబర్ 9న సన్విత ఆశ్రమానికి చేరుకున్నారు. అనంతరం జులేఖాను తన వెంట ఇంటికి తీసుకెళ్లారు.జులేఖా కుటుంబాన్ని గుర్తించడంలో ఆమెతో క్రమం తప్పకుండా మాట్లాడటం కీలకంగా మారిందని కిసాన్ చౌరే తెలిపారు. గూగుల్ సెర్చ్, చాట్‌జీపీటీ వంటి డిజిటల్ సాధనాలను ఉపయోగించడం ద్వారా ఆమె మూలాలను గుర్తించగలిగామని చెప్పారు. పర్భణి నిర్భయ పోలీస్ స్క్వాడ్‌తో సమన్వయం చేసుకుని ఆమెను కుటుంబ సభ్యుల చెంతకు చేర్చినట్లు వెల్లడించారు.

చాట్‌జీపీటీ వంటి ఏఐ సాధనాలు సరైన సమాచారాన్ని గుర్తించడంలో ఎలా ఉపయోగపడతాయో ఈ ఘటన మరోసారి చూపించింది.

విమానం ల్యాండింగ్ గేర్ ఫెయిల్

ల్యాండింగ్ గేర్ ఫెయిల్ కావడంతో గువాహటి కి వెళ్లాల్సిన ఇండిగో విమానం అత్యవసరంగా పుణె ఎయిర్‌పోర్టు లో ల్యాండ్ అయ్యింది. టేకాఫ్ తర్వాత విమానం ల్యాండింగ్ గేర్ వెనక్కి ముడుచుకోకపోవడంతో పుణెకు తిరిగి వచ్చింది. ఫ్లైట్ 6E 0623 పైలట్ వెంటనే ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ కి సమాచారం అందించడంతో భారత వైమానిక దళం పుణె ఎయిర్‌పోర్టులో పూర్తిస్థాయి అత్యవసర పరిస్థితిని ప్రకటించింది.

ఈ ప్రక్రియలో భాగంగా అగ్నిమాపక దళాలు, అంబులెన్స్‌లు, అత్యవసర ప్రతిస్పందన బృందాలను అత్యంత అప్రమత్తంగా ఉంచారు. 192 మంది ప్రయాణికులు, సిబ్బందితో ఉన్న ఆ విమానం ఉదయం 9:04 గంటలకు సురక్షితంగా ల్యాండయ్యింది. ల్యాండింగ్‌కు ముందు గ్రౌండ్ బృందాలు ల్యాండింగ్ గేర్‌ను ప్రత్యక్షంగా తనిఖీ చేయడానికి వీలుగా రన్‌వేపై తక్కువ ఎత్తులో ప్రయాణించింది. మూడు ఫైర్ ఇంజిన్‌లు, రెండు అంబులెన్స్‌ల సాయంతో ప్రయాణికులు, సిబ్బంది అందరినీ ఏరోబ్రిడ్జ్ ఉపయోగించి బే నంబర్ 7కు సురక్షితంగా తరలించారు. ఈ ప్రక్రియలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. ఉదయం 9:10 గంటలకు పూర్తిస్థాయి అత్యవసర పరిస్థితిని అధికారికంగా ఉపసంహరించారు.



నేరుగా ఇంటికే అయ్యప్ప ప్రసాదం

తిరువనంతపురం: అయ్యప్పస్వామి దర్శనార్థం శబరిమలకు వచ్చే భక్తులు ప్రసాదాలను నేరుగా తమ ఇంటి చిరునామాకు పంపించుకునే అవకాశం ఇప్పుడు అందుబాటులోకి రానుంది. ట్రావెన్‌కోర్ దేవస్థానం మండలి, ఇండియా పోస్టు మధ్య ఈ మేరకు అవగాహన కుదిరింది. మండలమకర విలక్కు యాత్ర ఈ నెల 17న ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో దీనిపై అధికారిక ప్రకటన వెలువడింది. కొండపై ఆలయ సముదాయంలో ఉన్న అరవణ, అప్పం ప్రసాదాల కౌంటరు పక్కనే ప్రత్యేక పార్శిల్ బుకింగ్ కేంద్రం రోజంతా పని చేస్తుంది. ప్రసాదాన్ని ఏ చిరునామాకు పంపాలో చెప్పి బుక్ చేసుకుంటే వారు ఇళ్లకు చేరేలోపు అది చేరిపోతుంది. సన్నిధానం వద్దే కాకుండా దేశంలోని ఏ పోస్టాఫీసు ద్వారానైనా ఎక్కడికైనా స్పీడ్ పోస్టులో ప్రసాదాన్ని పంపించుకోవచ్చని అధికారిక ప్రకటన తెలిపింది.





తూర్పు హిమాలయాల్లో 5 కొత్త కప్పల గుర్తింపు

తూర్పు హిమాలయ ప్రాంత దట్టమైన అడవుల్లో శాస్త్రవేత్తలు ఐదు కొత్త రకాల సూక్ష్మ కప్పల జాతులను గుర్తించారు. అరుణాచల్‌ప్రదేశ్‌లో ఐదేళ్లపాటు పరిశోధనలు నిర్వహించిన దిల్లీ విశ్వవిద్యాలయం, హార్వర్డ్ విశ్వవిద్యాలయ పరిశోధకులు ఈ అరుదైన జాతులను కనుగొన్నారు. ఇవి 'జింగోఫ్రిస్' అనే కప్పల సమూహానికి చెందినవి. వీటికి జింగోఫ్రిస్ టానిటాటి, జింగోఫ్రిస్ టానోగోగో, సియాంగెన్సిస్, హెర్టి, వులార్సోని అని పేర్లు పెట్టారు. 'జింగోఫ్రిస్ టానోగోగో' అనే కప్ప ప్రత్యేకత నత్తలను ఆహారంగా తీసుకోవడం. భారత్‌లో నత్తలను తినే కప్పగా ఇది తొలిసారి గుర్తింపు పొందింది. ఈ పరిశోధన వివరాలు 'రాయల్ సొసైటీ ఓపెన్ సైన్స్' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.

ఢిల్లీలో పెరుగుతున్న ఎయిర్ పొల్యూషన్



దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం అంతకంతకే పెరుగుతున్నది. గడిచిన వారం రోజుల నుంచి వరుసగా గాలి నాణ్యత క్షీణిస్తున్నది. దాంతో ఢిల్లీ నగరం అంతటా దట్టంగా పొగమంచు కమ్ముకుని ఉంటున్నది. ఈ పొగమంచు కారణంగా దారి కొద్దిదూరం కూడా కనిపించక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఢిల్లీలో సగటు గాలి నాణ్యత రికార్డు స్థాయిలో 325 కి పడిపోయింది. బారాపుల్లా, జేఎల్ఎన్ స్టేడియం ఏరియాల్లో ఎయిర్ క్వాలిటీ బాగా క్షీణించింది. ఢిల్లీ యూనివర్సిటీ ఏరియాలో, పుసా ఏరియాలో, ధీర్‌పూర్ ఏరియాలో గాలి నాణ్యత అత్యంత అధ్వాన్నంగా ఉన్నది. నోయిడాలో కూడా ఎయిర్ పొల్యూషన్ పెరిగిపోయింది.

కాగా, ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (AQI) 0100 మధ్య ఉంటే గాలి నాణ్యత బాగా ఉండి, కాలుష్యం లేదని అర్థం. AQI 100200 మధ్య ఉంటే గాలి నాణ్యత మధ్యస్తంగా ఉందని, AQI 200300 మధ్య ఉంటే గాలి నాణ్యత అధ్వాన్నంగా ఉందని, AQI 300400 మధ్య ఉంటే గాలి నాణ్యత మరింత అధ్వాన్నంగా ఉందని, AQI 400500 మధ్య ఉంటే కాలుష్యం తీవ్ర స్థాయిలో ఉందని అర్థం.

అటవీ అధికారి ఇళ్లలో సోదాలు.. 2.5 కేజీల గోల్డ్, భారీగా నగదు పట్టివేత



భోపాల్: మధ్యప్రదేశ్‌లో ఓ టైగర్ రిజర్వ్ ఉన్నతాధికారి ఇళ్లలో లోకాయుక్త అధికారులు సోదాలు చేపట్టి భారీగా నగలు, నగదును స్వాధీనం చేసుకున్నారు. సత్పూర టైగర్ రిజర్వ్‌లో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న సంజీవ్ కుమార్ శర్మ ఇళ్లలో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. ఆయనతోపాటు ఆయన భార్య పేరిట ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయన్న ఆరోపణల నేపథ్యంలో ఈ సోదాలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

పాచ్‌మర్హిలోని సంజీవ్ అధికారిక నివాసం, కార్యాలయంతోపాటు చింద్వారాలోని ఇంటిలో అధికారులు సోదాలు చేపట్టారు. 2.5 కిలోల బంగారం, 1.6 కిలోల వెండి, రూ.26 లక్షలకు పైగా నగదును స్వాధీనం చేసుకున్నారు. వీటితోపాటు నాలుగు వాహనాలు, దాదాపు రూ.50 లక్షల విలువైన ఖరీదైన గృహోపకరణాలను గుర్తించారు. మరోవైపు ఆ అధికారికి చెందిన రూ.2 కోట్ల విలువైన ఓ రిసార్ట్, రూ.కోటి విలువైన విల్లాను కూడా గుర్తించినట్లు తెలిపారు. మొత్తం రూ.7.6 కోట్ల విలువైన ఆస్తులను ఇప్పటి వరకు గుర్తించినట్లు.. ఇది ప్రాథమిక అంచనా మాత్రమే అని అధికారులు చెబుతున్నారు. సోదాలు ఇంకా కొనసాగుతున్నాయి.

పని చేస్తూనే ఉంటా: రిటైర్మెంట్ వార్తలపై గడ్కరీ



తాను రాజకీయాల నుంచి తప్పుకునే అవకాశం ఉందంటూ వస్తున్న వార్తలను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఖండించారు. అవన్నీ తప్పుడు కథనాలని, వాటిలో ఎటువంటి నిజం లేదని అన్నారు. తన వ్యాఖ్యలను మీడియా వర్గాలు తప్పుగా అర్థం చేసుకున్నాయని తెలిపారు. 'నా వయసు పెరిగే కొద్దీ యువతను ముందుకు తీసుకురావలని అంటుంటాను. దాని అర్థం నేను పదవి నుంచి, రాజకీయాల నుంచి తప్పుకోనున్నట్లు కాదు. ముందు తరాల వారు తమకు బాధ్యతలు ఎలాగైతే అప్పజెప్పారో అదే విధంగా మనం కూడా మన తర్వాతి తరాల వారికి బాధ్యతలు అందిస్తాం. అది ఉద్యోగం కావచ్చు. వ్యాపారం కావచ్చు. ప్రస్తుతం ఉన్న జర్నలిస్టుల స్థానంలో ఇంతకు ముందు వేరే వాళ్లు ఉండేవారు. ఇప్పుడు మీరు విలేకరులుగా చేస్తున్నారు. అలాగే నేను కూడా ప్రభుత్వం తరఫున పని చేస్తూనే ఉంటా. గతంలో నేను చేసిన వ్యాఖ్యలకు రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదు. అప్పుడు మాట్లాడింది నాగ్‌పుర్‌లో నేను ఏర్పాటు చేసిన లక్ష్మణ్‌రావ్ మన్కర్ ట్రస్ట్ గురించి. దానికింద ఆదివాసీ ప్రాంతాల్లో విద్యాసంస్థలు నడుస్తున్నాయి. దాని విషయంలో మునుపటిలా బాధ్యతలు నిర్వహించలేనని, యువతరానికి అవకాశం ఇవ్వాలని మా సభ్యులకు సూచించాను. కానీ మీడియా ఛానళ్లు ఈ వ్యాఖ్యలను రాజకీయాలతో ముడిపెట్టాయి' అని గడ్కరీ స్పష్టం చేశారు.



డేటా సెంటర్లకు నీళ్లు ఆపండి!

రాష్ట్రంలో ఈ ఏడాది ఖరీఫ్ వ్యవసాయాన్ని ఎల్‌నినో తీవ్రంగా దెబ్బతీసింది. వర్షా భావం, అడుగంటిపోతున్న భూగర్భ జలాలు, ఖాళీ అవుతున్న రిజర్వాయర్లు రాష్ట్రంలో తీవ్ర కరువు పరిస్థితులను సృష్టిస్తున్నాయి. ఇప్పటికే పెసర, మినుము, సోయాబీన్ వంటి పంటలు కోతకు వస్తుండగా, మిగిలిన పంటలు నీరందక ఎండిపోతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో బావులు, బోర్లు ఎండిపోవడంతో పాటు విద్యుత్ కోతలు సర్వసాధారణమయ్యాయి. యూనిట్‌కు పది రూపాయలు చెల్లించి కొందామన్నా మార్కెట్‌లో విద్యుత్ లభించని పరిస్థితి ఉందని ప్రభుత్వమే ప్రకటించడం పరిస్థితుల తీవ్రతకు అద్దం పడుతోంది. రాష్ట్ర వ్యవసాయానికి ఆధారమైన నైరుతి రుతుపవనాల కాలంలో వర్షపాతం తీవ్రంగా పడిపోయింది. ఈ రుతుపవనాల సాధారణ వర్షపాతం 740.6 మిల్లీమీటర్లు కాగా, గత సంవత్సరం జూన్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు 988.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కానీ ఈ ఏడాది అదే కాలంలో 615.5 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైంది. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 16 జిల్లాలు మాత్రమే సాధారణ వర్షపాతాన్ని నమోదు చేయగా, ఏకంగా 17 జిల్లాల్లో 20శాతం నుంచి 59 శాతం వరకు లోటు వర్షపాతం నమోదైంది. గతేడాది సెప్టెంబర్ 30 నాటికి రాష్ట్రంలోని ప్రధాన రిజర్వాయర్లలో 848.77 టీఎంసీల నీరు ఉండగా, ఈ ఏడాది అది 475.57 టీఎంసీలకు పడిపోయింది.

ఉపరితల నీటి లభ్యత తగ్గడంతో రైతులు బోర్లపై విపరీతంగా ఆధారపడ్డారు. దీనికి తోడు నీటి వినియోగం ఎక్కువగా ఉండే వరి, పత్తి పంటలను విస్తృతంగా సాగు చేయడంతో భూగర్భ జలాలు పాతాళానికి పడిపోయాయి. రాష్ట్రవ్యాప్తంగా సగటు భూగర్భ జలమట్టం గత ఏడాది ఆగస్టులో 5.78 మీటర్లు ఉండగా, ఈ ఏడాది ఆగస్టు నాటికి 7.87 మీటర్లకు పడిపోయింది.

ఈ ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగు విస్తీర్ణం కూడా తగ్గింది. రాష్ట్ర సాధారణ సాగు విస్తీర్ణం 1,32,38,446 ఎకరాలు కాగా, ఈసారి 1,25,85,426 ఎకరాలకు పరిమితమైంది. వరి సాధారణ సాగు విస్తీర్ణం 65,95,645 ఎకరాలు కాగా, గతేడాది ఖరీఫ్‌లో 67,33,484 ఎకరాల్లో సాగై, ఈసారి 56,79,969 ఎకరాలకు అంటే దాదాపు 9 లక్షల ఎకరాలకు పైగా తగ్గింది. ధాన్యాల మొత్తం సాగు విస్తీర్ణం 72,48,771 ఎకరాలకు గాను 63,12,526 ఎకరాల్లో (87శాతం) మాత్రమే సాగైంది. నూనెగింజల సాగు 4,47,585 ఎకరాల సాధారణ విస్తీర్ణానికి గాను 3,96,597 ఎకరాలకు పరిమితమైంది.


రాబోయే యాసంగి (రబీ) సీజన్‌లో వరి వంటి నీరు ఎక్కువగా అవసరమయ్యే పంటలను సాగు చేయడం తీవ్ర ప్రమాదకరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నీటి లభ్యతను బట్టి డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతుల ద్వారా తక్కువ నీటితో పండే జొన్న, సజ్జ, రాగి వంటి చిరుధాన్యాలు, శనగ, పెసర వంటి పప్పుధాన్యాలు, ఆముదం, వేరుశనగ వంటి నూనెగింజల ఆరుతడి పంటలను మాత్రమే వేయాలి. మరోవైపు ప్రభుత్వం శాస్త్రీయ అవగాహన లేకుండా ప్రోత్సహిస్తున్న ఆయిల్ పామ్ సాగు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి. ఒక ఆయిల్ పామ్ చెట్టుకు రోజుకు 250 నుంచి 300 లీటర్ల నీరు, ఏటా 1500 నుంచి 1800 మి.మీ వర్షపాతం అవసరం. కరువు సమయంలో కొత్తగా ఆయిల్ పామ్ నాటితే 90శాతానికి పైగా లేత మొక్కలు ఎండిపోయే ప్రమాదం ఉంది.

ఈ క్లిష్ట సమయంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కరువు మండలాలను ప్రకటించి, కేంద్రానికి నివేదికలు పంపి ఎన్‌డీఆర్ఎఫ్ నిధులతో పాటు రాష్ట్ర బడ్జెట్ నుంచి నిధులు కేటాయించాలి. ఇతర మౌలిక వసతుల కాంట్రాక్టర్లకు ఇచ్చే నిధులను కరువు పీడిత గ్రామాలకు మళ్లించాలి. రాష్ట్రంలో పంటల బీమా పథకాన్ని వెంటనే అమలులోకి తేవాలి. ఖరీఫ్‌లో సగటు దిగుబడులు పడిపోయిన రైతులందరికీ బీమా పథకం కింద నష్ట పరిహారం అందించాలి. గత ఆరు సీజన్లుగా పంటల బీమా పథకం లేక రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ పథకం ప్రయోజనాలను పొందడానికి వీలుగా కౌలు రైతులను కూడా ప్రభుత్వం తక్షణమే గుర్తించాలి.

ఈ సీజన్‌లో పంటల సగటు దిగుబడులు బాగా తగ్గిన రైతులతో పాటు కూరగాయల రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి. కౌలు రైతులతో సహా, పంటలు ఎండిపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి. వరి, పత్తి లాంటి ప్రధాన పంటలకు 2026లో స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం నిర్ణయించిన రుణ పరిమితిలో 50శాతం వరకూ రైతులకు పరిహారంగా అందించాలి. కౌలు రైతుల గుర్తింపు కోసం 2011 అధీకృత సాగుదారుల చట్టాన్ని అమలు చేయాలి. వ్యవసాయంలో కీలకపాత్ర పోషిస్తున్న మహిళా రైతులను గుర్తించడానికి మహారాష్ట్ర తరహాలో ప్రత్యేక చట్టాన్ని తేవాలి. పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, నూనెగింజలకు మద్దతు ధర దక్కేలా ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి. యాసంగికి ఆరుతడి విత్తనాలను ఉచితంగా సరఫరా చేయాలి. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చూడడంతో పాటు పశువుల మేతను సరఫరా చేయాలి.

వలసలను నివారించడానికి ఉపాధి హామీ పనులను తక్షణమే విస్తృతంగా ప్రారంభించాలి. ఎక్కువ మందికి పనులు కల్పించడానికి వీలుగా చిన్న, సన్నకారు రైతులకు, గ్రామీణ మౌలిక వసతులైన గిడ్డంగులు, డ్రయ్యింగ్ యార్డులు, స్కూల్ భవనాలు, లాంటి మౌలిక వసతుల మేలు జరిగేలా ఈ సీజన్‌లో ఉన్న ప్రత్యేక పరిస్థితి దృష్ట్యా కొత్త పనులను ఉపాధి హామీ పథకానికి జోడించాలి. రైతుల, స్వయం సహాయక బృందాల బ్యాంకు అప్పుల వాయిదాలను ప్రభుత్వం ఒక ఏడాది పాటు వాయిదా వేసి, వడ్డీలను మాఫీ చేయాలి.

ఇప్పటికీ మిషన్ భగీరథ పథకం గ్రామీణ, ఆదివాసీ ప్రాంతాలలో పూర్తి స్థాయిలో అమలు కావడం లేదు. చాలా చోట్ల ఈ ప్రాంతాల ప్రజలకు తాగునీరు అందడం లేదు. మిషన్ భగీరథ పూర్తి స్థాయి మంచి నీటి పథకం. ఈ పథకం అమలులోని సమస్యలను పరిష్కరించడానికి, తగిన స్థాయిలో తాగునీటిని ప్రజలకు సరఫరా చేయడానికి ప్రభుత్వం పూనుకోకపోవడం వల్ల, ప్రజలు ఎంతో డబ్బు వెచ్చించి నీటిని కొనుగోలు చేస్తున్నారు. ఇది ఆయా కుటుంబాలపై పెద్ద ఆర్థిక భారాన్ని మోపుతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా, ప్రాజెక్టులలో నీటి కొరత ఉన్నందున మిషన్ భగీరథ నీటిని ఇథనాల్, కోకాకోలా, డేటా సెంటర్లు వంటి పరిశ్రమలకు మళ్లించకుండా, కేవలం ప్రజల తాగునీటికి, ఆరుతడి పంటలకు మాత్రమే వినియోగించాలి.



వ్యతిరేకత ఇంకా రాలేదు!

తరువాత ఏమిటి? నిరసనల వెల్లువలో ఉన్న మనం ఇకపై ఏం చేయాలి? బెంగాలీ మార్కెట్‌లో కూర్చుని, ఏమంత రుచిగా లేని కాఫీ తాగుతూ నాలో నేను నిశితంగా, లోతుగా తర్కించుకున్నాను. ఈ ప్రశ్న అడిగేందుకు ఇది సందర్భోచిత సమయం కూడా. అక్టోబర్ 12న డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా వర్ధంతి. ఆయన చెప్పిన ఒక సత్యాన్ని మనం విస్మరించకూడదు. అదేమిటంటే 'ఒక సజీవ ప్రజా సమూహం ఐదు సంవత్సరాలు వేచి ఉండదు' అని. పోలీసులు గత పదిరోజులలో ఐదుసార్లు నన్ను నిర్బంధించారు– పట్టుకున్నారు, లాక్కెళ్లారు, నెట్టివేశారు, పోలీస్‌వ్యాన్‌లోకి విసిరివేశారు. ఎందుకు? భారత ఎన్నికల సంఘం ప్రధానాధికారి (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలిపినందుకు! సుప్రీంకోర్టు దాకా సాగిన నిరసన ప్రదర్శనలో పాల్గొని మేము వెనక్కు వచ్చి బెంగాలీ మార్కెట్‌లో కూర్చుని కాఫీ సేవనంలో సేదతీరిన సందర్భమది. న్యాయ వ్యవస్థకు వ్యతిరేకంగా నిర్వహించిన నిరసన కాదు అది. న్యాయస్థానాలపై ఒత్తిడి చేసే ప్రయత్నం కూడా ఎంతమాత్రం కాదది. గత వారాంతంలో ఢిల్లీ వీధులలో అభాసుపాలైన సుప్రీంకోర్టు గౌరవాన్ని ఉద్ధరించేందుకు జరిగిన ప్రయత్నమే ఆ నిరసన ప్రదర్శన. అడుగడుగునా కర్ఫ్యూ అమల్లో ఉన్న జాతీయ రాజధానిలో శాంతియుతంగా నిరసన తెలిపేందుకు ఈ దేశ పౌరులుగా మాకు హక్కు ఉన్నదనే సత్యాన్ని చాటి చెప్పేందుకు నిర్వహించిన నిరసన అది. ఎటువంటి క్షణమది? ఒక భీతావహ పరిస్థితిని మేము చవి చూశాము.



సరే, తదుపరి చర్య ఎలా ఉండాలి? సీఈసీ వ్యతిరేక ఉద్యమం విస్తరించాల్సి ఉన్నది- భౌగోళికంగా, సామాజికంగా. ఆసేతుహిమాచలం అన్ని ప్రాంతాలకు ఈ ఉద్యమాగ్ని వ్యాపించాలి. సమస్త సామాజిక శ్రేణులూ ఈ ఉద్యమంలో పాలుపంచుకోవాలి. వీధులలో రోజూ యథావిధిగా నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తూ కొన్ని కొత్త కార్యాచరణ పద్ధతులను రూపొందించుకోవాలి. వ్యవస్థాగతంగా ఒత్తిళ్లు తీసుకువచ్చేందుకు తోడ్పడే అంశాలను గుర్తించాలి. ఉపయోగించుకోవాలి. నిరసన వ్యూహమూ, ఎత్తుగడలు రూపొందించుకుంటూ గమ్యమూ, దాన్ని చేరే మార్గాన్ని అర్థం చేసుకోవడం లక్ష్య సాధనకు విశేషంగా తోడ్పడగలదు.

రాజనీతి శాస్త్రవేత్త సుహాస్ పల్షీకర్ ప్రస్తుత నిరసనలను 'పునర్ ప్రజాస్వామ్యీకరణ'గా అభివర్ణించారు. నిర్వీర్యమైన పలు రాజ్యాంగ వ్యవస్థలను పునరుద్ధరించేందుకు అదొక మార్గమని ఆయన పేర్కొన్నారు. 2014లో ప్రారంభమైన (నేను తరచూ పేర్కొనే) 'ప్రజాస్వామ్యాన్ని స్వాధీనం చేసుకోవడం' అనే దుష్ట ప్రక్రియ పర్యవసానాలే మన రాజ్యాంగ వ్యవస్థల వైఫల్యాలు. చిత్రమేమిటంటే 'ప్రజాస్వామ్యాన్ని స్వాధీనం చేసుకోవడం' అనేది పూర్తిగా ప్రజాస్వామిక పద్ధతులలోనే జరిగింది. ఇందుకొక కీలక ఉపకరణం 'ఎన్నికలపై గుత్తాధిపత్యాన్ని సాధించడం'. ఎన్నికల కమిషనర్ల నియామకాలకు సంబంధించి కొత్త నిబంధనలతో ఎన్నికల సంఘం తమకు అనుకూలంగా వ్యవహరించేలా చేసుకోవడం సంభవించింది. సరే, దర్యాప్తు సంస్థలు సీబీఐ, ఈడీని దుర్వినియోగపరచడం ఉండనే ఉంది. తుదకు ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్), నియోజకవర్గాల పునర్విభజన, ఒక దేశం-ఒకే ఎన్నిక మొదలైన వాటితో ఎన్నికల వ్యవస్థను ఎటువంటి మినహాయింపు లేకుండా స్వాయత్తం చేసుకునే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. భారతీయ జనతా పార్టీకి శాశ్వత మెజారిటీ లభించేలా చేసేందుకే ఇవన్నీ జరుగుతున్నాయి. ఇదిగో ఈ దుర్మార్గ, రాజ్యాంగ విరుద్ధ పన్నాగాలకు వ్యతిరేకంగానే ప్రస్తుత నిరసనలు ప్రజ్వరిల్లాయి.

ఎన్నికల సమగ్రత పునరుద్ధరణకే ఈ నిరసనలు. ఎన్నికల ప్రక్రియ న్యాయబద్ధంగా అమలు కావాలన్నదే వాటి ఏకైక లక్ష్యం. నిరసనకారులకు ఉమ్మడిగా ఒక అధికారిక ప్రణాళిక లేకపోయినప్పటికీ మూడు డిమాండ్ల విషయంలో వారి మధ్య పూర్తి ఏకీభావం ఉన్నది. వాటిలో మొదటిది- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా లేదా అభిశంసన. భారత ఎన్నికల సంఘం పనితీరు రాజ్యాంగబద్ధంగా ఉండేలా చేసి, దాని విశ్వసనీయతను పునరుద్ధరించే దిశగా ఇదొక ప్రతీకాత్మక చర్య. రెండవది- 'సర్' ఉపసంహరణ. తద్వారా, ప్రజాస్వామ్య చరిత్రలో అతిపెద్ద ఓట్ల తొలగింపును నిరర్థకం చేయడం. మూడవది- ఎన్నికల సంఘం కమిషనర్లుగా ఎవరినైనా నియమించేందుకు అధికారంలో ఉన్న ప్రభుత్వానికి నిర్బంధ అధికారాలను ఇచ్చిన 'ఎన్నికల కమిషనర్లు (నియామకం, సేవా నిబంధనలు, పదవీ కాలం) చట్టం-2023' రద్దు.

ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, న్యాయబద్ధంగా జరగాలన్న ఆకాంక్షే ఈ డిమాండ్లకు ప్రాథమిక ప్రేరణ. కనీసం, 2014లో బీజేపీని అధికారంలోకి తీసుకువచ్చిన ఎన్నికల మాదిరిగా భారత పార్లమెంటరీ, అసెంబ్లీ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, న్యాయవిహితంగా జరగాలని 'సర్' వ్యతిరేక ఆందోళనకారులు ఆశిస్తున్నారు. అంతకు తక్కువగా ఏదీ వారికి ఆమోదయోగ్యం కాదు, కాబోదు.

ఈ నిరసనలు ఎన్నికల సమగ్రత పునరుద్ధరణకే గానీ 'పాలన మార్పు' (రెజిమ్ ఛేంజ్) కోసం కాదనే వాస్తవాన్ని గుర్తించాలి. నిరసనల వెనుక ఉన్న వివిధ శక్తులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెన్నెంటనే దిగిపోవాలని కోరుకుంటూ ఉండవచ్చుగానీ సామాన్య పౌరులను అసంఖ్యాకంగా వీధులలోకి తీసుకువచ్చింది మోదీ పట్ల బద్ధ వ్యతిరేకత కానేకాదు. ఇంతవరకు అటువంటి వ్యతిరేక భావం ప్రజల్లో లేదు. ప్రజాస్వామికంగా, శాంతియుతంగా అధికార బదిలీకి వెసులుబాటు నిచ్చే న్యాయబద్ధమైన వ్యవస్థ పునరుద్ధరణ లక్ష్యమే సామాన్యులను ఆందోళనా పథంలోకి నడిపిస్తోంది. ఇప్పటికైతే ఇదే సత్యం. వారి లక్ష్యం ప్రజాస్వామికమైనది. అది నెరవేరి తీరాలి. అది నెరవేరేందుకు దోహదం చేసే మార్గాలు అన్నీ మూసుకుపోతే జరిగేదేమిటి? ప్రస్తుత ఆందోళనలు పాలన మార్పునకై ప్రజా తిరుగుబాటుగా పరిణమిస్తాయి. అదే సంభవిస్తే పౌరులు, వ్యవస్థలు భారీ మూల్యం చెల్లించవలసిరావడం అనివార్యమవుతుంది. ఇటువంటి స్థితిని ఊహించడమే భీతావహం గొల్పుతోంది.

నిరసనలను ముందుకు తీసుకుపోయేందుకు ప్రజాస్వామిక శక్తుల, మరింత స్పష్టంగా చెప్పాలంటే ఈ ఆందోళనలలో పాల్గొంటున్న శక్తుల పునర్వ్యవస్థీకరణ ఎంతైనా అవసరం. ఇప్పటివరకు ఈ నిరసనలు 'స్వతస్సిద్ధ సమన్వయం'కు ఒక ప్రామాణిక ఉదాహరణగా ఉన్నాయి. ఒక ప్రధాన వ్యక్తి లేదా సంస్థ ఆదేశం లేదా కీలక సమన్వయం లేకుండానే క్రమబద్ధమైన సామూహిక కార్యాచరణగా ఈ నిరసనలు అయత్నకృతంగా రూపుదాల్చాయి. నిరసనలలో పాలుపంచుకుంటున్న భిన్న శక్తులు పరస్పరం ప్రతిస్పందించుకుంటున్నప్పుడు వారి కార్యాచరణలు ఎటువంటి ఉద్దేశపూర్వక ప్రణాళిక లేకుండానే ఏకీకృతమవుతాయి. 'బాధ్యతాయుత పౌరులు' (ఈ వ్యాసకర్త కూడా వీరిలో ఒకరు) ఇచ్చిన పిలుపూ ఆందోళనా శక్తుల స్వతస్సిద్ధ సమన్వయానికి దారితీసింది. మా పిలుపుతో అక్టోబర్ 2 నుంచి 4 వరకు ప్రజలు వీధులలోకి వచ్చి ఉవ్వెత్తున నిరసన తెలిపారు. అక్టోబర్ 10న జరిగిన ఆందోళనలకు సీజేపీ పిలుపునిచ్చింది. ఇండియా కూటమి భాగస్వామ్యపక్షాలు అక్టోబర్ 6 నుంచి 12 దాకా ప్రతిరోజూ ఆందోళనలు నిర్వహించాయి. ఇవేవీ సమన్వయ నిర్ణయాలతో జరిగినవి కావు. అయితే వాటన్నిటి ఉమ్మడి ఫలితం ఒక వాద్య సమ్మేళనం ప్రభావాన్ని లేదా ఒక రిలే రేసును తలపించాయి. ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతను ఒక విలక్షణ సామూహిక స్ఫూర్తితో నిర్వహించారు.

నిరసనకారుల డిమాండ్లను కించిత్ కూడా అంగీకరించకూడదని ప్రభుత్వం నిర్ణయించుకుంటే ఆందోళనకారులు తమ ప్రయత్నాలను మరింతగా సమన్వయం చేసుకునే మార్గాన్ని కనుగొనాలి. సీజేపీ, ఇండియా కూటమి, విద్యార్థి, యువజన సంఘాలు, పౌర సమాజ సంస్థలు ఒకే ఛత్రం కిందకు రాకపోవచ్చు, రావాల్సిన అవసరం కూడా లేదు. అయితే అవి పరస్పర విరుద్ధ లక్ష్యాలతో పనిచేయకుండా ఉండాలి. తమ శక్తి సామర్థ్యాలను ఎట్టి పరిస్థితులలోను ఒకరు మరొకరికి వ్యతిరేకంగా ఉపయోగించకూడదు. ఈ విషయంలో అందరూ అత్యంత జాగ్రత్తగా ఉండాలి. ఉంటారని నమ్మేందుకు ఆస్కారం నిండుగా ఉన్నది. ఇందుకు కారకుడు రాహుల్‌గాంధీ. ఆందోళనలు వేర్వేరుగా లేదా సమాంతరంగా జరగవని, అన్నీ ఒకే ఆందోళనగా జరుగుతాయని ఆయన స్పష్టంగా చెప్పారు. మరో ముఖ్యమైన విషయమేమిటంటే ఈ ఉద్యమంలో పాలుపంచుకుంటున్న విభిన్నశక్తులు అన్నిటిలోనూ ఈసారి ఒక మౌలిక మార్పు చోటు చేసుకున్నది. ఇది ఆ శక్తుల పునర్వ్యవస్థీకరణను సుసాధ్యం చేయగలుగుతుంది. ఈ పునర్వ్యవస్థీకరణ సుసాధ్యమవడం పైనే ఈ ఉద్యమ విజయం ఆధారపడి ఉన్నది. తమకు తాముగా సుసంఘటితమైన నిరసనకారుల (గత జూలైలో నీట్ ప్రశ్నపత్రాల లీకేజీకి వ్యతిరేకంగా ఉద్యమించినవారు) శక్తి సామర్థ్యాలు ప్రస్తుత ఉద్యమ సాఫల్యతకు చాలా కీలకం. ఈ యువ నిరసనకారులు ఏ సంస్థకూ నిబద్ధమైనవారు కారు. ప్రస్తుత ఉద్యమ నిర్వహణలో పరస్పర విరుద్ధ సంకేతాలు కనిపిస్తే లక్ష్య సాధనలో వారి ఉత్సాహం సన్నగిల్లిపోయే ప్రమాదమున్నది. ఉద్యమ సారథులు ఈ వాస్తవాన్ని విస్మరించకూడదు. ఒక సంస్థ లేదా ఒక రాజకీయ పక్షం నేతృత్వంలో జరిగే ఉద్యమం కంటే పార్టీలు, సంస్థలు సంపూర్ణ మద్దతునిస్తున్న పౌరుల ఉద్యమంగా ప్రస్తుత ఉద్యమం కొనసాగాలని ఆ యువప్రజలు అభిలషిస్తున్నారు.

నా ఆలోచనా ప్రవాహం ఇంతటితో ఆగిపోయింది. నేను తాగుతున్న ఆ 'మెషీన్ కాఫీ' అయిపోయింది. దక్షిణ భారతీయ ఫిల్టర్ కాఫీ మిసహా మరే కాఫీకీ ఆర్డర్ ఇవ్వకూడదని నిర్ణయించుకున్నాను. జ్ఞానేశ్ కుమార్ ఎన్నికల సంఘం నుంచి నిష్క్రమించేంతవరకు నేనూ ఈ నిర్ణయం నుంచి వైదొలగను.

శాసించే స్థాయికి ఏఐ చేరితే..?

మానవ చరిత్రలో ఎన్నడూ లేనంతగా నేడు ప్రపంచం సాంకేతికత ద్వారా అనుసంధానమైంది. చేతిలోని స్మార్ట్‌ఫోన్‌తో ప్రపంచంలో ఎక్కడి వ్యక్తితోనైనా క్షణాల్లో మాట్లాడవచ్చు. కానీ విచిత్రమేమిటంటే, ఇదే కాలంలో డిజిటల్ అనుసంధానాల మధ్య ఒంటరితనం కూడా పెరుగుతోంది. ఈ మానసిక శూన్యతను ఆసరాగా చేసుకుని ఓ కొత్త సాన్నిహిత్యం ముందుకొస్తోంది. అదే ఏఐ సహచరి. ఈ సహచరి మనిషి ఒంటరితనానికి పరిష్కారమా, లేక మనిషికి మనిషి అవసరాన్ని క్రమంగా తగ్గించే కొత్త బంధమా? ఏ ఇద్దరి మధ్య బంధమైనా నిలవాలంటే ఓపిక, త్యాగం, సర్దుబాటు అవసరం. మన ఆలోచనలు ఎదుటివారి ముందు ఉంచడం, వారి అభిప్రాయాలతో విభేదిస్తూనే వారిని అర్థం చేసుకోవడం– ఇదే మానవ సంబంధాల ప్రాథమిక సూత్రం. ఇక్కడ కోపాలు, అసంతృప్తులు, ఘర్షణలు, సంతోషాలు అన్నీ ఉంటాయి. కానీ ఈ చాట్‌బాట్‌లు అందించే 'కల్పిత ప్రేమ'లో ఈ కష్టాలు కనిపించవు. అది మిమ్మల్ని ప్రశ్నించదు. మీ తప్పులను వేలెత్తి చూపదు. మీరు ఎప్పుడు పిలిచినా 'నేను నీ కోసమే' అన్నట్టు స్పందిస్తుంది. ఇంట్లో వాళ్లకు చెప్పలేని మాటను, స్నేహితుడితో పంచుకోలేని బాధను కొందరు చాట్‌బాట్‌తో చెప్పకుంటున్నారు. ఈ సాన్నిహిత్యం ఇప్పుడు మాటలకే పరిమితం కాలేదు. Character.AIపై 2026లో జరిగిన ఒక అధ్యయనంలో, పరిశీలించిన దాదాపు 1500 ప్రముఖ చాట్‌బాట్లలో 63శాతం రొమాంటిక్ సంభాషణల కోసం రూపొందించినట్టు తేలింది. కొన్ని బాయ్‌ఫ్రెండ్, భర్త, ప్రేమికుడి వంటి పాత్రలను కూడా అనుకరిస్తున్నాయి. మనిషి కోరుకునే సాన్నిహిత్యం కూడా క్రమంగా ఒక డిజిటల్ సేవగా మారుతోంది. అది మన భావాలకు అనుగుణంగా స్పందిస్తుంది. మన అభిప్రాయాన్ని మెచ్చుకోవడం, మన మాటకు అంగీకారం తెలపడం వంటి ప్రవర్తనను పరిశోధకులు 'ఏఐ సైకోఫాన్సీ' (ముఖస్తుతి)గా పేర్కొంటున్నారు. స్టాన్‌ఫర్డ్–కార్నెగీ మెలన్ పరిశోధకుల అధ్యయనంలో 11 ప్రముఖ ఏఐ మోడళ్లు మనుషుల కంటే సగటున 49శాతం ఎక్కువగా తమను వాడేవారి చర్యలను సమర్థించాయి. ఇలాంటి చాట్‌బాట్‌తో సంభాషించిన తర్వాత ఆ మనుషుల్లో తమ ప్రవర్తనే సరైనదన్న నమ్మకం పెరగడం, తప్పును అంగీకరించి సంబంధాన్ని చక్కబిద్దుకునే ఆసక్తి తగ్గింది. మనుషులు సహజంగా ప్రవర్తించే తీరు కూడా ఇలాగే ఉంటుంది. ఎవరు మనల్ని ఎప్పుడూ 'నువ్వు కరెక్టే' అని చెప్తారో, వారి దగ్గరకే మనం వెళ్తాం. అప్పుడు అసలు ప్రశ్న– మనకు కావాల్సింది మనతో ఎప్పుడూ ఏకీభవించే తోడా? లేక విభేదించినా మన శ్రేయస్సు కోరే మనిషా?



ఫ్లోరిడాలో పద్నాలుగేళ్ల బాలుడు ఒక చాట్‌బాట్‌తో తీవ్ర భావోద్వేగ అనుబంధం పెంచుకున్న తర్వాత ఆత్మహత్య చేసుకున్నాడు. అతని తల్లి దాఖలు చేసిన కేసులో చాట్‌బాట్ పాత్రపై తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. అయితే ఆత్మహత్యకు చాట్‌బాట్‌నే కారణమని నిర్ధారించడం సాధ్యం కాలేదు. కానీ ఈ ఘటన కృత్రిమ తోడు ఒక పిల్లవాడి జీవితంలో ఎంత లోతుగా ప్రవేశించగలదో చూపించింది.

బ్రిటిష్ కొలంబియా పరిశోధకుల 12 నెలల అధ్యయనంలో 2 వేల మందికి పైగా పెద్దలను పరిశీలిస్తే, ఒంటరితనం అనుభవించేవారు చాట్‌బాట్‌ల వైపు మొగ్గుచూపడం కనిపించింది. మరో అధ్యయనంలో చాట్‌బాట్ వినియోగం తర్వాత ఒంటరితనం పెరిగినట్లు సంకేతాలు కనిపించినా, విస్తృత సామాజిక అనుబంధం తగ్గిందని మాత్రం నిర్ధారించలేకపోయారు.

మనుషుల ఒంటరితనం ఇప్పుడు క్రమంగా ఒక మార్కెట్‌గా మారుతోంది. వినియోగదారుడికి నచ్చే స్పందనే నమ్మదగినదిగా అనిపిస్తే, తక్షణ సంతృప్తిని పెంచే ఈ లక్షణమే దీర్ఘకాలంలో సమస్యగా మారొచ్చు. కంపెనీకి వినియోగదారుడు సంతోషంగా ఉండటం వ్యాపార ప్రయోజనం. కానీ ఆ సంతోషం అతన్ని మరింతగా దీనిపై ఆధారపడేలా చేస్తే, తక్షణ సంతృప్తికి, దీర్ఘకాలిక శ్రేయస్సుకు మధ్య సంఘర్షణ మొదలవుతుంది. యూజర్లు తమ భయాలు, బలహీనతలు, భావోద్వేగాలను ఈ ఏఐ వ్యవస్థలతో పంచుకున్నప్పుడు, అవి డేటాగా మారే అవకాశం ఉంది. మనిషి ఒంటరితనం వ్యాపార అవకాశంగా మారినప్పుడు, అతని భావోద్వేగాలు డేటా పాయింట్లుగా, అతను కేవలం 'వినియోగదారుడి'గా మిగిలిపోతే- అప్పుడు ఆ సాన్నిహిత్యం ఎవరి కోసం?

వైనా 2026 జూలై 15 నుంచి మానవ సంబంధాలను అనుకరించే ఏఐ సేవలకు కొత్త నిబంధనలను అమల్లోకి తెచ్చింది. వినియోగదారులు ఏఐపై అతిగా భావోద్వేగంగా ఆధారపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వినియోగం వ్యసనంగా మారే పరిస్థితుల్లో హెచ్చరికలు ఇవ్వాలని ఈ నిబంధనలు చెబుతున్నాయి. ఏఐ మానసిక ఆరోగ్యానికి సహాయకంగాను, నిపుణుల సాయం దొరకని సందర్భాల్లో తోడుగాను, వృద్ధుల ఒంటరితనాన్ని తగ్గించే సాధనంగాను ఉపయోగపడవచ్చు. కానీ అది మానవ సంబంధాలకు ప్రత్యామ్నాయం కాదు. ఇప్పుడిక ఏఐని నిషేధించడం సాధ్యం కాదు, ఆ అవసరం కూడా లేదు. అయితే మనుషులు ఏఐపై ఆధారపడటాన్ని మాత్రం అర్థం చేసుకోవడం ముఖ్యం. పిల్లలకు, యువతకు డిజిటల్ లిటరసీతో పాటు 'రిలేషన్‌షిప్ లిటరసీ' కూడా నేర్పించాలి. అంటే ఘర్షణ, విభేదాలను ఎదుర్కోవడం నేర్పే నైపుణ్యం. అవతలి వ్యక్తి మాటను ఆగ్రహించకుండా వినడం, మన తప్పును ఒప్పుకోవడం, తిరస్కరణను తట్టుకోవడం, సర్దుబాటు చేసుకోవడం... ఇవన్నీ అందులో భాగమే.

సాంకేతికత ఎంత వేగంగా విస్తరించినా, స్పర్శలోని వెచ్చదనాన్ని, ఒకరి కళ్లలో చూసి చెప్పే ఓదార్పును, కష్టసుఖాల్లో తోడుండే నిజమైన మనుషులను ఏ కృత్రిమ మేధా ఇవ్వలేదు. యంత్రాలు మన పనులను సులభతరం చేయడానికి ఉపయోగపడాలి గానీ, మన మనసులను శాసించే స్థాయికి చేరకూడదు. మనిషికి యంత్రం అవసరం కావచ్చు. కానీ మనిషికి మనిషి అవసరాన్ని యంత్రం భర్తీ చేయకూడదు.



కూటమి విజయమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ పాలనపై ప్రజల్లో సానుకూల స్పందనతోపాటు విశ్వాసం కూడా పెరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పీవీఎన్ మాధవ్ చెప్పారు. అన్ని ప్రాంతాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ నేతల సమన్వయంతో అభ్యర్థుల ఎంపిక, సీట్ల పంపకాలపై చర్చలు జరిపామని వివరించారు. పంచాయతీ ఎన్నికల మొదటి విడతకు కూడా ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైందని అన్నారు. జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలతో కలిసి క్షేత్రస్థాయిలో సమన్వయంతో పని చేయాలని నిర్ణయించామని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి అనే రెండు అంశాలకు సమాన ప్రాధాన్యతను ఇస్తూ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ ధీమా వ్యక్తం చేశారు.

టిప్పర్‌ను ఢీకొన్న కారు..

ముగ్గురి దుర్మరణం

తిరుమల శ్రీవారి దర్శనానికి వెళుతుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం పాలయ్యారు. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం, గుర్రకొండవాండ్ల ఊరుకు చెందిన చంద్రగిరి లక్ష్మీనారాయణ(31) కారు డ్రైవరుగా జీవనం సాగిస్తున్నాడు.ఆయన తండ్రి సిద్ధయ్య(65), పెదనాన్న సుబ్రమణ్యం(67), బంధువు కుప్పాల రజని(55)తో కలిసి శనివారం రాత్రి స్వగ్రామం నుంచి తిరుమలకు కారులో బయలుదేరారు. చంద్రగిరి మండలం, రవణప్పగారిపల్లె వద్ద జాతీయ రహదారి నుంచి సింగిల్ రోడ్డులోకి లక్ష్మీనారాయణ కారును మళ్లించాడు. స్పీడు బ్రేకర్స్ ఉండడంతో ముందు వెళుతున్న టిప్పర్ వేగం తగ్గగా వీరి వాహనం వేగంగా ఢీకొంది. ఈప్రమాదంలో లక్ష్మీనారాయణ, సిద్ధయ్య, రజని అక్కడికక్కడే మృతి చెందారు. సుబ్రమణ్యాన్ని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.
సమాచారం అందుకున్న హైవే అంబులెన్స్ సిబ్బంది వెంటనే ప్రమాద స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మరోవైపు, ప్రమాద తీవ్రతకు కారు పూర్తిగా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతులు ఎవరు? ఎక్కడి నుంచి వస్తున్నారు? అనే వివరాలను సేకరిస్తున్నారు. అలాగే, క్షతగాత్రుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించేందుకు ప్రయత్నిస్తున్నారు. కాగా, ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

543 స్థానాల్లోనే 33 శాతం మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలి

- 2023 చట్టం ప్రకారం ఉండాలి
- డీలిమిటేషన్ అనే నిబంధనను తొలగించాలి
- విలీన చర్చలు ఆగిపోయాం
- శరద్ పవార్ కుమార్తె సుప్రియా సూలే

నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లును మరోసారి శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ముందుకు తెచ్చేందుకు నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. గత ఏప్రిల్‌లో బీజేపీ సర్కారు తీసుకొచ్చిన ఈ బిల్లు లోక్‌సభలో వీగిపోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో డీలిమిటేషన్ బిల్లుకు మద్దతుపై ఎన్సీపీ (ఎస్పీ) వర్కింగ్ ప్రెసిడెంట్, శరద్ పవార్ కుమార్తె సుప్రియా సూలే కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రాల వారీగా ఎలాంటి మార్పులు చేయకుండా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో లోక్‌సభ స్థానాలను సమానంగా 50 శాతం పెంచేలా నిబంధనలు ఉంటే మద్దతు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమిలో ఎన్సీపీ (ఎస్పీ) భాగస్వామిగా ఉంది. అయితే, ఎన్సీపీ రెండు వర్గాలు విలీనమవుతాయనే ఊహాగానాల నడుమ ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.
నియోజకవర్గాలు 50 శాతం పెంపు
జులైలో వర్షాకాల సమావేశాలకు కొన్ని రోజుల ముందు కూడా సూలే ఇలాంటి ఫార్ములానే ప్రతిపాదించారు. అయితే, ఆ బిల్లుకు మద్దతు ఇవ్వాలని తమ పార్టీ నిర్ణయించుకుందంటూ వచ్చిన వార్తలను ఆ తర్వాత ఆమె తోసిపుచ్చారు. ఏప్రిల్‌లో వీగిపోయిన బిల్లులో కేంద్ర హోం మంత్రి అమిత్ షా మౌఖికంగా హామీ ఇచ్చిన '50 శాతం పెంపు' అంశం పొందుపరచలేదు. అంతేకాకుండా, డీలిమిటేషన్‌తో ముడిపడి ఉన్న 33 శాతం మహిళా రిజర్వేషన్ల అంశంపై రాజ్యాంగ సవరణకు అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ కూడా ప్రభుత్వానికి లేకపోవడం ఆ బిల్లు ఓడిపోవడానికి ఓ కారణం.
స్వరం మార్చిన సుప్రియా సూలే
బిల్లు వీగిపోయిన తర్వాత, జనగణన, డీలిమిటేషన్ అనే నిబంధనను తొలగించి, 2023 చట్టం ప్రకారం ప్రస్తుతం ఉన్న 543 స్థానాల్లోనే 33 శాతం మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని సూలే డిమాండ్ చేశారు. నియోజకవర్గాలు చిన్నవిగా మారితే ఎంపీలు ఓటర్లతో మరింత సన్నిహితంగా ఉండేందుకు వీలు కలుగుతుందని సూలే అన్నారు. తన సొంత నియోజకవర్గమైన బారామతిని ఉదాహరణగా చూపుతూ, ఏళ్ల తరబడి అక్కడ ఓటర్ల సంఖ్య సుమారు 1012 లక్షల నుంచి దాదాపు 2022 లక్షలకు పెరిగిందని తెలిపారు. దీనివల్ల ఒక ఎంపీ ప్రతి గ్రామాన్ని సందర్శించడం, సమాన అభివృద్ధిని అందించడం 'ఆచరణాత్మకంగా అసాధ్యంగా' మారిందని ఆమె పేర్కొన్నారు. అంత పెద్ద సంఖ్యలో ఓటర్లు ఉన్నప్పుడు ఏటా ఇచ్చే రూ. 5 కోట్ల ఎంపీ ల్యాడ్స్ నిధులు ఏమాత్రం సరిపోవని, మెరుగైన ప్రాతినిధ్యం, అభివృద్ధి కోసం నియోజకవర్గాలను విభజించడం అనివార్యమని సూలే అభిప్రాయపడ్డారు.
విలీన చర్చలు ఆగిపోయాం
ఇక ఎన్సీపీ విలీన చర్చలను సుప్రియా సూలే తోసిపుచ్చారు. 'తన సోదరుడు అజిత్ పవార్ మరణంతోనే మా వైపు నుంచి ఈ విషయానికి మేము ఫుల్ స్టాప్ పెట్టాం' అని సుప్రియా సూలే తెలిపారు. అజిత్ దాదా మరణంతో ఎన్సీపీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన ఆయన భార్య సునేత్రా పవార్, విలీనాన్ని తాను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నానని 'మహాయుతి' కూటమి నేతలకు చెప్పినట్లు ఎన్డీటీవీ వర్గాలు వెల్లడించాయి. అయితే, ఎన్సీపీ (ఎస్పీ) ఒక ప్రత్యేక పార్టీగా ఎన్డీఏలోకి వస్తే స్వాగతిస్తామని ఆమె పేర్కొన్నట్లు సమాచారం.

ఇండిగో విమానంలో

సాంకేతిక లోపం

- పుణే విమానాశ్రయంలో తప్పిన పెను ప్రమాదం
- పుణే నుంచి గౌహతి బయలుదేరిన ఇండిగో ఫ్లైట్

పుణే విమానాశ్రయంలో ఇండిగో విమానానికి పెను ప్రమాదం తప్పింది. పుణే నుంచి గౌహతి బయలుదేరిన ఇండిగో ఫ్లైట్‌లో సాంకేతిక లోపం తలెత్తిన కారణంగా.. పుణే విమానాశ్రయంలో అత్యవసర ల్యాండింగ్ చేశారు. కాగా.. విమానంలోని ప్రయాణికులందరూ సురక్షితంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. పుణే నుంచి గౌహతి బయలుదేరిన ఇండిగో ఫ్లైట్ లో సాంకేతిక లోపం తలెత్తింది. టేకాఫ్ అయిన వెంటనే.. విమానం ల్యాండింగ్ చక్రాలు లోపలికి వెళ్లలేదు. దీంతో అప్రమత్తమైన సిబ్బంది.. పుణే విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. ఏటీసీ అధికారులు రన్‌వేపై 'లో పాస్' నిర్వహించి చక్రాల పరిస్థితిని పరిశీలించారు. ఈ సమయంలో విమానంలో 192 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారని.. వారంతా క్షేమంగా ఉన్నారని సంబంధిత అధికారులు వెల్లడించారు. కాగా.. ప్రయాణికులను గౌహతి పంపేందుకు ప్రత్యామ్నాయంగా.. బెంగుళురు నుంచి ప్రత్యేక విమానాన్ని ఏర్పాటు చేశారు.

మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తిపోయడం అసాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

పర్యావరణ అనుమతుల్లో జాప్యం తొలగించాలని విజ్ఞప్తి
పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మసాగర్, డిండి ప్రాజెక్టులపై గత, ప్రస్తుత ప్రభుత్వాలు కలిపి సుమారు రూ.50 వేల కోట్లు వెచ్చించాయని, సుప్రీంకోర్టు స్టే సహా పలు కారణాలతో పనులు మందగించాయని మంత్రి తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం దరఖాస్తులు స్వీకరించి పర్యావరణ అంచనా చేపట్టవచ్చని, కేంద్ర పర్యావరణ శాఖలో నెలల తరబడి నెలకొన్న జాప్యాన్ని తొలగించి అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రధానిని కోరినట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా నిలిచిపోయిన సాగునీటి ప్రాజెక్టుల విషయంలోనూ ప్రత్యేక చొరవ చూపాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.
మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ సహకారానికి ప్రధాని చొరవ కోరుతూ..
తుమ్మిడిహట్టి వద్ద గతంలో కుదిరిన ఒప్పందాన్ని 148 మీటర్ల నుంచి 152 మీటర్లకు పెంచాల్సిన అవసర□□□□ ప్రధానికి వివరించినట్లు ఉత్తమ్ తెలిపారు. మహారాష్ట్ర అంగీకారం సాధించేందుకు ప్రధాని చొరవ కోరామని, అదనపు ముంపునకు కేంద్రం లేదా మహారాష్ట్ర నిర్ణయించే మేర పరిహారం



చెల్లించడానికి తెలంగాణ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. అలాగే సమ్మక్క-సారలమ్మ బ్యారేజీకి సంబంధించి ఛత్తీస్‌గఢ్ ఎన్ఓసీ జారీని వేగవంతం చేయాలని కోరినట్లు తెలిపారు. నవంబర్ 16న కేంద్ర జల సంఘం చైర్మన్‌ను కలవనున్నట్లు, నవంబర్ 17న సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి ఛత్తీస్‌గఢ్‌కు వెళ్లి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితో ఎన్ఓసీపై చర్చిస్తామని వెల్లడించారు.
అదనపు నిధులు, భూగర్భ జలాల పరిరక్షణకు ప్రత్యేక సాయం
2027-28 ఆర్థిక సంవత్సరంలో ప్రధానమంత్రి కృషి సించాయీ యోజన కింద సీతమ్మసాగర్-సీతారామ, మోడికుంట వాగు, చిన్న కాళేశ్వరం, చనాకా-కొరాట బ్యారేజీ వంటి నాలుగు సాగునీటి పథకాలకు రూ.5,856 కోట్లు కోరినట్లు ఉత్తమ్ వెల్లడించారు. అలాగే 70 నుంచి 90 శాతం పూర్తయిన ప్రాజెక్టుల తుది పనుల నిమిత్తం అదనంగా రూ.5,000 కోట్లు మంజూరు చేయాలని కోరామన్నారు. ఎల్‌నినో నేపథ్యంలో భూగర్భ జలాల పరిరక్షణకు రూపొందించిన కార్యాచరణ కోసం రూ.5,000 కోట్ల ప్రత్యేక కేంద్ర ఆర్థిక సాయం కూడా విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. వచ్చే వానాకాలం వరకు తాగునీటికి సరిపడా నీరు రిజర్వాయర్లలో నిల్వ ఉందని, ప్రస్తుత యాసంగిలో వరి సాగు చేయవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు.
మీడియా ప్రశ్నలకు సమాధానమిస్తూ.. ప్రస్తుత పరిస్థితుల్లో మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తిపోసే అవకాశం లేదని నిపుణులు స్పష్టంగా తేల్చిచెప్పారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునాదుల రూపకల్పనలో, నిర్మాణంలో లోపాలున్నాయని నిపుణులు లిఖితపూర్వకంగా పేర్కొన్నారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలోనే బ్యారేజీ దెబ్బతిన్నదని, ఇప్పుడు అక్కడి నుంచి నీటిని ఎత్తిపోయాలని కోరడం అర్థరహితమని ఆయన స్పష్టం చేశారు. నవంబర్ 22 వరకు తెలంగాణలో నిర్వహించనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు రావాలని ప్రధాని మోదీని ఈ సందర్భంగా ఆహ్వానించినట్లు వెల్లడించారు.

రూ.30 వేల కోట్ల సాయం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం లోటు ఏర్పడి పలు ప్రాంతాల్లో కరువు పరిస్థితులు నెలకొన్నాయని సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని మోదీకి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 365 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. వ్యవసాయం, తాగునీరు, సాగునీటి అవసరాలపై కరువు ప్రభావం పడుతోందని వివరించారు. రైతులను ఆదుకోవడానికి, కరువు నివారణ చర్యలు చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే రూ.30 వేల కోట్ల ఆర్థిక ప్యాకేజీ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా స్పందించాలని కోరినట్లు తెలుస్తోంది.
తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల అంశాన్ని కూడా సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లారు. ప్రాణహిత నదిపై 152 మీటర్ల ఎత్తుతో తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి అవసరమైన కేంద్ర అనుమతులు, నిధులు త్వరగా మంజూరు చేయాలని కోరారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వ సమ్మతి లభించేలా కేంద్రం చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే సమ్మక్కసాగర్ ప్రాజెక్టుకు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) అనుమతులు ఇప్పించడంతో పాటు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నుంచి నిరభ్యంతర పత్రం (ఎన్ఓసీ) వచ్చేలా సహకరించాలని కోరారు. సీతమ్మసాగర్ బ్యారేజీకి పర్యావరణ అనుమతులు లభించేలా కేంద్రం జోక్యం చేసుకోవాలని కూడా సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.
గోదావరికావేరి నదుల అనుసంధానం అంశం కూడా ప్రధాని మోదీతో జరిగిన సమావేశంలో ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్టును సమ్మక్కసాగర్ లేదా ఇచ్చంపల్లి నుంచి చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి



కోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే సమ్మక్కసాగర్ ప్రాజెక్టుకు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) అనుమతులు ఇప్పించడంతో పాటు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నుంచి నిరభ్యంతర పత్రం (ఎన్ఓసీ) వచ్చేలా సహకరించాలని కోరారు. సీతమ్మసాగర్ బ్యారేజీకి పర్యావరణ అనుమతులు లభించేలా కేంద్రం జోక్యం చేసుకోవాలని కూడా సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.
గోదావరికావేరి నదుల అనుసంధానం అంశం కూడా ప్రధాని మోదీతో జరిగిన సమావేశంలో ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్టును సమ్మక్కసాగర్ లేదా ఇచ్చంపల్లి నుంచి చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించారు. ఈ అనుసంధానం ద్వారా తరలించే నీటిలో తెలంగాణకు 50 శాతం వాటా కేటాయించాలని కోరినట్లు సమాచారం. కృష్ణా, గోదావరి నదీ జలాల్లో తెలంగాణకు న్యాయమైన వాటా దక్కేలా కేంద్రం సహకరించాలని కూడా సీఎం రేవంత్ రెడ్డి బృందం విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర సాగునీటి అవసరాలు, ప్రాజెక్టుల నిర్మాణంలో ఎదురవుతున్న అంతరాష్ట్ర సమస్యలను ప్రధానికి ముఖ్యమంత్రి, మంత్రులు వివరించారు.
తెలంగాణలో నిర్వహించనున్న ప్రతిష్టాత్మక కార్యక్రమాలకు ప్రధాని మోదీని సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. డిసెంబర్ 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరుకావాలని కోరారు. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడం, పారిశ్రామిక అభివృద్ధిని ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ సదస్సును నిర్వహించనున్నారు. అదే సమయంలో డిసెంబర్ 11వ తేదీ నుంచి 22వ తేదీ వరకు జరగనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా రావాలని కూడా ప్రధాని మోదీని ఆహ్వానించారు. తెలంగాణలో క్రీడారంగ అభివృద్ధికి ఈ పోటీలు దోహదపడతాయని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.
ప్రధాని మోదీతో సమావేశం తర్వాత కూడా సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో పలు కార్యక్రమాల్లో పాల్గొనున్నారు. కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ ఆత్మకథ పుస్తకం బిలాంగింగ్ ఎ జర్నీ ఆఫ్ లవ్ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరుకానున్నారు. అనంతరం ప్రముఖ లాయర్ సిద్ధార్థ లూథ్రా కుమారుడి వివాహ రిసెప్షన్‌లో కూడా పాల్గొననున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నేతలతోనూ సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యే అవకాశం ఉందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

పర్యావరణ అనుకూల పద్ధతులను అనుసరించాలి

- ఆంధ్రప్రదేశ్ అయ్యప్ప భక్తులకు
- ఏపీపీసీబీ కీలక సూచనలు
- ప్లాస్టిక్ వస్తువులకు దూరంగా ఉంచాలి
- చుట్టుపక్కల ప్రాంతాలలో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను వేయొద్దు

కేరళంలోని శబరిమలలో జరగనున్న మండలమకర విళక్కు యాత్రా సమయంలో రాష్ట్రంలోని అయ్యప్ప భక్తులు పర్యావరణ అనుకూల పద్ధతులను పాటించాలని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఏపీపీసీబీ) కోరింది. 202627 యాత్రా కాలం 2026 నవంబర్ 17న ప్రారంభమై 2027 జనవరి 20 వరకు కొనసాగుతుంది. యాత్రికుల తాకిడి అధికంగా ఉండే అవకాశం ఉన్నందున, పుణ్యక్షేత్రమంతటా పర్యావరణ పరిశుభ్రతను కాపాడటానికి సహకరించాలని కేరళం రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి భక్తులకు విజ్ఞప్తి చేసింది. పర్యావరణ పరిరక్షణ, సరైన వ్యర్థాల నిర్వహణపై ఆంధ్రప్రదేశ్ యాత్రికులలో అవగాహన కల్పించాలని కోరుతూ ఏపీపీసీబీకి లేఖ రాసింది. దీనికి ప్రతిస్పందనగా ఏపీపీసీబీ ఒక ప్రకటనను విడుదల చేస్తూ, భక్తుల కోసం మార్గదర్శకాలను వివరించింది.
యాత్రికులు తమ ఇరుముడిలో ప్లాస్టిక్ వస్తువులకు దూరంగా ఉంచాలి. పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని అధికారులు సూచించారు. అలాగే అటవీ మార్గాలు, కొండలు, చుట్టుపక్కల ప్రాంతాలలో ప్లాస్టిక్ లేదా ఇతర వ్యర్థాలను వేయవద్దు. తడి, పొడి వ్యర్థాలను వేరు చేయాలని, అలాగే జీవవిచ్ఛిన్నమయ్యే, జీవవిచ్ఛిన్నం కాని పదార్థాలను వేర్వేరు చెత్తబుట్టలలో పారవేయాలని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు.
పంబ నదిలో చెత్త వేయవద్దని, వాడిన బట్టలను నదిలోనూ, భస్మకుళంలోనూ పారవేయవద్దని బోర్డు భక్తులకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసింది. ఈ ప్రాంత జీవవైవిధ్యాన్ని, సహజ పర్యావరణ వ్యవస్థను పరిరక్షించడానికి సన్నిధానం, పంబ, నిలక్కల్, ఎరుమేలి, చుట్టుపక్కల అటవీ ప్రాంతాలలో పరిశుభ్రతను పాటించడం అత్యవసరం అని పొల్యూషన్ బోర్డు వెల్లడించింది.
శబరిమల పవిత్రతను కాపాడుకుంటూ, పర్యావరణ బాధ్యతతో కూడిన యాత్రను పాటించేలా కేరళ హైకోర్టు ఆదేశాలను పాటించాలని బోర్డులు భక్తులకు విజ్ఞప్తి చేశాయి. అటవీ మార్గాలు, కొండలు, చుట్టుపక్కల ప్రాంతాలలో ప్లాస్టిక్ లేదా ఇతర వ్యర్థాలను పారవేయవద్దు.
యాత్ర కాలంలో శబరిమల పవిత్రతను కాపాడటానికి, పంబా నది పరిశుభ్రంగా ఉంచాలని, చుట్టుపక్కల అటవీ పర్యావరణ వ్యవస్థను రక్షించడానికి సహాయపడాలని ఆంధ్రప్రదేశ్ అయ్యప్ప భక్తులకు కేఎస్‌పీసీబీ విజ్ఞప్తి చేసింది. మండలమకరవిళక్కు యాత్రా నవంబర్ 17న ప్రారంభమై 2027 జనవరి 20 వరకు కొనసాగనుంది. ఇప్పటికే ఏపీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులను ప్రకటించింది. ఇందులో గురుస్వాములు ఉచితంగా ప్రయాణించే అవకాన్ని కల్పిస్తోంది. మరోవైపు ప్రత్యేక రైళ్లు కూడా కొల్లాం వరకు నడుస్తున్నాయి. అక్కడ నుంచి కేరళ ఆర్టీసీ బస్సుల్లో వెళ్లవచ్చు.

ముగ్గురు యువకుల మృతదేహాలు లభ్యం

వరాహ నదిలో విషాదం.. హోం మంత్రి అనిత విచారం
మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి

అనకాపల్లి జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఎస్.రాయవరం మండలం పెనుగొల్లు సమీపంలోని వరాహ నదిలో స్నానానికి దిగి గల్లంతైన ముగ్గురు యువకులు మృత్యువాత పడ్డారు. ఆదివారం ఉదయం నదిలో తేలియాడుతున్న వారి మృతదేహాలను స్థానికులు, పోలీసులు కలిసి బయటకు వెలికితీశారు. అప్పటివరకు తమ బిడ్డలు క్షేమంగా తిరిగి వస్తారని ఆశగా ఎదురుచూసిన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు విగతజీవులుగా మారిన యువకులను చూసి కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ ఘటనతో పెనుగొల్లు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.
ఏం జరిగిందంటే...?
శనివారం ఆరుగురు యువకులు సరదాగా స్నానం చేసేందుకు పెనుగొల్లు వద్ద ఉన్న వరాహ నదిలోకి దిగారు. అయితే నదిలో నీటి ప్రవాహం, లోతు అంచనా వేయలేక వారు ప్రమాదంలో చిక్కుకున్నారు. ఆరుగురిలో ముగ్గురు యువకులు ఈదుకుంటూ సురక్షితంగా ఒడ్డుకు చేరుకోగలిగారు. కానీ కాతేటి రిషి (18), ముప్పిడి నాగవంశీ (22), కోడి జగదీశ్ (20) నీటి ఉధృతికి కొట్టుకుపోయి గల్లంతయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, స్థానికులు నదిలో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. రాత్రి వరకు వెతికినా వారి ఆచూకీ లభించలేదు.
ఆదివారం (ఇవాళ) తెల్లవారుజామున మళ్లీ గాలింపు ప్రారంభించగా.... ముగ్గురు యువకుల మృతదేహాలు నదిలో తేలియాడుతూ కనిపించాయి. స్థానిక మత్స్యకారులు, పోలీసుల సాయంతో మృతదేహాలను ఒడ్డుకు చేర్చారు. చేతికి అందివచ్చిన యువకులు ఇలా అకాల మరణం చెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.
కేసు నమోదు చేసుకున్న పోలీసులు.... పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. నిరుపేద కుటుంబాలకు చెందిన ఈ ముగ్గురు యువకుల మృతితో ఆయా కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో పడ్డాయని, ప్రభుత్వం తక్షణమే స్పందించి మృతుల కుటుంబాలకు తగిన ఆర్థిక పరిహారం అందించాలని కాలనీవాసులు అధికారులను కోరారు.
అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం పెనుగొల్లులోని వరాహ నదిలో నిన్న(శనివారం) స్నానానికి దిగి ముగ్గురు యువకులు గల్లంతై, మృతిచెందిన విషయం తెలిసిందే. ఈరోజు (ఆదివారం) ఉదయం యువకుల మృతదేహాలు లభ్యమయ్యాయి. యువకుల మృతిపై ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత విచారం వ్యక్తం చేశారు. శనివారం ఈతకు వెళ్లి వరాహ నదిలో యువకులు గల్లంతై, చనిపోయారని తెలిపారు. నిన్న సాయంత్రం నుంచి పోలీసులు, గ్రామస్థుల ఆధ్వర్యంలో గాలింపు చర్యలు కొనసాగాయని చెప్పుకొచ్చారు. యువకులు మృతిచెందడం అత్యంత బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు హోం మంత్రి అనిత ప్రగాఢ సానుభూతి తెలిపారు.
బంధువుల నిరసన..
కాగా, యువకుల మృతి పట్ల బాధిత కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరుతూ వారి బంధువులు జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. వారి నిరసనతో పెనుగల్లు జాతీయ రహదారిపై కిలోమీటర్ల మేర వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.

యూపీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు

100 సీట్లు కూడా రావు

2027 ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందే సమాజ్‌వాదీ పార్టీ , కాంగ్రెస్ మధ్య సీట్ల పంపకాల వివాదం మొదలైంది. మొత్తం 403 స్థానాల్లో 181 సీట్లు కావాలని కాంగ్రెస్ డిమాండ్ చేయగా.. 50 నుంచి 65 స్థానాలకే అంగీకరించాలని ఎస్పీ ఎంపీ శివపాల్ సింగ్ పటేల్ సూచించారు. తుది నిర్ణయం అఖిలేశ్ యాదవ్‌దేనని స్పష్టం చేశారు. ఉత్తరప్రదేశ్ రాజకీయాల్లో 2027 అసెంబ్లీ ఎన్నికలకు ముందే పొత్తుల రాజకీయం వేడెక్కుతోంది. అధికార బీజేపీని ఓడించడమే లక్ష్యంగా సమాజ్‌వాదీ పార్టీ , కాంగ్రెస్ కలిసి ఎన్నికల్లో పోటీ చేయాలని భావిస్తున్నప్పటికీ.. సీట్ల పంపకం విషయంలో ఇరు పార్టీల మధ్య విభేదాలు మొదలయ్యాయి. యూపీలోని మొత్తం 403 అసెంబ్లీ స్థానాల్లో 181 సీట్లు కేటాయించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసినట్లు సమాచారం. అయితే ఈ డిమాండ్‌పై సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ శివపాల్ సింగ్ పటేల్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ 50 నుంచి 60 స్థానాలు లేదా గరిష్ఠంగా 65 స్థానాలతోనే సరిపెట్టుకోవాలని సూచించారు.
కాంగ్రెస్ 181 స్థానాల్లో పోటీ చేయాలని కోరినప్పటికీ సీట్ల పంపకం ఇంకా ఖరారు కాలేదని శివపాల్ సింగ్ పటేల్ తెలిపారు. కాంగ్రెస్ తనకు కావాల్సిన స్థానాల జాబితాను మాత్రమే సమర్పించిందని, తుది నిర్ణయం మాత్రం సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ తీసుకుంటారని చెప్పారు. కాంగ్రెస్‌కు 100 కంటే తక్కువ సీట్లు మాత్రమే కేటాయించాలని, ఆ పార్టీ 5060 స్థానాలు లేదా గరిష్ఠంగా 65 స్థానాలకు అంగీకరించడం మంచిదని అభిప్రాయపడ్డారు.
ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో ప్రస్తుతం కాంగ్రెస్‌కు కేవలం ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారని శివపాల్ సింగ్ పటేల్ గుర్తుచేశారు. మరోవైపు సమాజ్‌వాదీ పార్టీ రాష్ట్రంలో బలమైన రాజకీయ శక్తిగా ఉందని పేర్కొన్నారు. ప్రస్తుత రాజకీయ బలాన్ని పరిశీలిస్తే కాంగ్రెస్‌కు 50 సీట్లు కూడా అడిగే అర్హత లేదని ఆయన వ్యాఖ్యానించారు. అలాంటప్పుడు 181 స్థానాలు కోరడం సమంజసం కాదని అభిప్రాయపడ్డారు.

అనంత జనశక్తి
జనం కోసమే మా అక్షరం
సోమవారం | రంగారెడ్డి
16.11.2026

కాలువ దిమ్మెల సమస్యకు మున్సిపల్ చైర్మన్ తక్షణ స్పందన

- శివానగర్.. కేశవనగర్‌లో దెబ్బతిన్న దిమ్మెల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని ఆదేశాలు

శ్రీ సత్య సాయి జిల్లా ప్రతినిధి,

నవంబర్ 15, అనంత జనశక్తి న్యూస్:



పట్టణంలోని శివానగర్, కేశవనగర్ ప్రాంతాల్లో కాలువపై ఉన్న దిమ్మెలు విరిగిపోవడంతో స్థానిక ప్రజలు, వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యపై మున్సిపల్ చైర్మన్ పరిసే సుధాకర్ తక్షణమే స్పందించారు. ప్రజల ఇబ్బందుల పరిష్కారానికి చర్యలు చేపట్టారు.కాలువపై దెబ్బతిన్న దిమ్మెల కారణంగా వాహనాలు, ప్రజలు రాకపోకలు సాగించే సమయంలో ప్రమాదకర పరిస్థితులు నెల కొంటున్నాయని స్థానికులు తెలిపారు. ముఖ్యంగా రద్దీ సమయాల్లో ఇబ్బందులు ఎక్కువగా ఉంటున్నాయని, విరిగిపోయిన దిమ్మెల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన చైర్మన్ పరిసే సుధాకర్ సంబంధిత మున్సిపల్ అధికా రులతో మాట్లాడి, డి.ఈ. వీరేష్‌ను పిలిపించి పరిస్థితిని పరిశీలించారు. దెబ్బతిన్న దిమ్మెల స్థానంలో కొత్త ది మ్మెలను వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్ర జలకు రాకపోకల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలను నిర్ల క్ష్యం చేయకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి, సాధ్య మైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుం టామని చైర్మన్ పరిసే సుధాకర్ తెలిపారు. సమస్యపై వెంటనే స్పందించి చర్యలు చేపట్టడంపై శివానగర్, కేశవనగర్ ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆదివాసీ హక్కుల పోరాట యోధుడు బిర్సా ముండా



- అనంతపురంలో ఘనంగా జయంతి వేడుకలు..

నివాళులర్పించిన జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి మేడిద

శ్రీనివాసరావు

అనంతపురం నవంబర్ 15, అనంత జనశక్తి న్యూస్

బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా గిరిజనులను ఏకం చేసి, ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం కోసం అలుపెరగ ని పోరాటం చేసిన మహానేత బిర్సా ముండా జయంతి వేడుకలను ఆదివారం అనంతపురం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా బిర్సా ముండా చిత్రపటానికి జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి మేడిద శ్రీనివాస రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో, ఆదివాసీ హక్కుల పరిరక్షణలో బిర్సా ముండా పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు. బ్రిటిష్ పాలకుల అణచివేతకు వ్యతి రేకంగా గిరిజన సమాజాన్ని సంఘటితం చేసి, వారి హక్కులు, సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మగౌరవం కోసం ఆయన సాగించిన పోరాటం భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.తన జీవితాన్నే గిరి జనుల సంక్షేమం, హక్కుల సాధన కోసం అంకితం చేసిన బిర్సా ముండా త్యాగాలు ఎప్పటికీ మరువలే నివని అన్నారు. నేటి యువత ఆయన పోరాట స్ఫూ ర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసీల హక్కులు, అభి వృద్ధి, ఆత్మగౌరవ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఎం. అనిల్ కుమార్, జూనియర్ అసిస్టెం ట్లు డి. ప్రవంతి, పి. లోకేష్, డీపీఎంయూ ప్రతినిధి ఎం. గోపి, ఐటీ అసోసియేట్ పి. హిమసాగర్, ఆర్ఓఎఫ్ఆర్ జిల్లా కోఆర్డినేటర్ సతీష్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ బల రాముడు, కార్యాలయ డ్రైవర్ వై. మంజు, అటెండర్లు బి. భాగ్యమ్మ, టి. కేశవయ్య, నైట్ వాచ్‌మెన్ హెచ్. వెం కటేశ్వర్లు తదితర కార్యాలయ సిబ్బంది పాల్గొని బిర్సా ముండా చిత్రపటానికి నివాళులర్పించారు.

విద్యావంతుల హక్కులే లక్ష్యం..



- పట్టభద్రులు, ఉపాధ్యాయుల శాసనమండలి ఎన్నికలకు ఎన్‌డీఎఫ్ సిద్ధం!

అనంతపురం నవంబర్ 15, అనంత జనశక్తి న్యూస్

రాజకీయ పార్టీలకు అతీతంగా విద్యావంతుల వేదిక.. నిరుద్యోగులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల హక్కుల పరిరక్షణే ప్రధాన అజెండారాజకీయ పార్టీ లకు అతీతంగా విద్యావంతుల వేదికగా ఏర్పాటైన జాతీయ ప్రజాస్వామ్య వేదిక (ఎన్‌డీఎఫ్) పట్టభద్రు లు, ఉపాధ్యాయుల శాసనమండలి ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతోంది. విద్యావంతులు రాజకీ యాల్లో భాగస్వాములు కావాలని, ప్రజా సమస్యల ను చట్టసభల్లో ప్రస్తావించే గొంతుకగా నిలవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది.ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడం, ప్రభుత్వ విద్యా, వైద్య రంగాలను బలోపేతం చేయడం ఎన్‌డీఎఫ్ ప్రధాన లక్ష్యాలుగా పేర్కొంటోంది. రాష్ట్రంలో మూతపడిన ప్రభుత్వ పాఠశాలలను తిరిగి ప్రారంభించి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని, సా మాన్యులకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతోంది.నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడం కోసం పోరాటం చేయాలని నిర్ణయించింది. అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలకు అనుకూలంగా కాకుండా నిరుద్యోగులు, ఉద్యోగులు, కార్మిక వర్గాల సమస్యలపై స్వతంత్రంగా, నిజాయితీగా పోరాడటమే తమ లక్ష్య మని స్పష్టం చేస్తోంది.దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు, మైనారిటీలు, కాపు సామాజిక వర్గాల మధ్య ఐక్యతను పెంపొందించేందుకు కృషి చేయాలని తన ప్రధాన కార్యాచరణలో పొందుపరిచింది. చదువుకు న్న యువత, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల ఆత్మ గౌరవం, హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వా లని భావిస్తోంది.విద్య, వైద్యం, ఉపాధి, సామాజిక న్యాయం, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, ఉద్యోగుల హక్కుల సాధన వంటి అంశాలే ఎన్‌డీఎఫ్ ప్రధాన అజెండాగా ఉన్నాయి. రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తూ, విద్యావంతులు మరియు ఉద్యోగ వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడమే లక్ష్యంగా పట్టభద్రులు, ఉపాధ్యాయుల శాసనమండలి ఎన్నికలకు ఎన్‌డీఎఫ్ సిద్ధమవుతోంది.

కడప జిల్లా అవోపా నూతన అధ్యక్షుడిగా మేడం దినేష్ కుమార్ ఏకగ్రీవ ఎన్నిక!

- మైదుకూరులో ఘనంగా జిల్లా అవోపా సర్వసభ్య సమావేశం – 11 యూనిట్ల ప్రతినిధుల హాజరు

మైదుకూరు:నవంబర్ 15, అనంత జనశక్తి న్యూస్

కడప జిల్లా ఆర్యవైశ్య ఆఫీసర్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) సర్వసభ్య సమావేశం ఆదివారం మైదుకూరులోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశం జిల్లా అవోపా కార్యకలాపాలు, అభి వృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చిం చడంతో పాటు నూతన జిల్లా అధ్యక్షుడి ఎన్నికకు వేదికగా నిలిచింది.

మైదుకూరు అవోపా అధ్యక్షులు దరిశా శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మాజీ అధ్యక్షు లు గూడూరు హరికృష్ణ, అవోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిట్టెం రమేష్, రాష్ట్ర సలహాదారు సి.ఏ. ప్రసాద్, కృష్ణ దేవరాయ రీజియన్ కన్వీనర్ దరిశా వెంకట అన్వేష్, ప్రముఖ వైద్యులు మాలేపాటి వెంకటరామ్ తదితర ప్రముఖులు హాజరయ్యారు. జిల్లాలోని 11 యూనిట్ల కు చెందిన అధ్యక్షులు, కార్యదర్శులు, ఇతర బాధ్యులు (PST) పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ యూనిట్ల ప్రతినిధులు తమ తమ యూనిట్ల పరిధిలో చేపట్టిన సేవా, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమావేశంలో వివరించారు. ఆయా యూనిట్ల పనితీరు, సంఘటనా బలోపేతం, భవిష్య త్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలపై అభిప్రాయాలను పంచుకున్నారు.మాజీ అధ్యక్షులు గూడూరు హరికృ ష్ణ గత రెండేళ్లుగా జిల్లా అవోపా ఆధ్వర్యంలో నిర్వ హించిన కార్యక్రమాలు, సాధించిన ప్రగతి, సంఘం అభివృద్ధికి చేపట్టిన ప్రత్యేక చర్యలను వివరించారు. ఆయన అందించిన సేవలను పలువురు అభినందిం చారు.

ఏకగ్రీవంగా నూతన అధ్యక్షుడి ఎన్నిక

సమావేశంలో అత్యంత కీలక ఘట్టంగా జిల్లా అవోపా నూతన అధ్యక్షుడి ఎన్నిక జరిగింది. పులివెందుల యూనిట్ అధ్యక్షులుగా వ్యవహరిస్తున్న శ్రీ మేడం దినేష్ కుమార్‌ను కడప జిల్లా అవోపా నూతన అధ్య క్షుడిగా సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మైదుకూరు ఆర్యవైశ్య సభ అధ్యక్షులు బల్లాని చెన్నకేశవ ప్రసాద్ నూతన



ఆవోప జిల్లా అధ్యక్షుడిని అభినందించారు

ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మేడం దినేష్ కుమార్‌కు సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర, జిల్లా నాయకులు, వివిధ యూనిట్ల ప్రతినిధులు, సభ్యులు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఆయన నాయకత్వంలో జిల్లా అవోపా మరింత అభివృద్ధి సాధించాలని, ఆఫీసర్లు, ప్రొఫెషనల్స్ ఐక్యతను బలోపేతం చేస్తూ సేవా కార్యక్రమాల్లో కొత్త ఒరవడిని సృష్టించాలని ఆకాంక్షించారు.జిల్లాలోని 11 యూనిట్ల ప్రతినిధులు ఒకే వేదికపై సమావేశమై సంఘం ప్రగతి, ఐక్యత, భవిష్యత్ లక్ష్యాలపై చర్చించ డం ఈ సమావేశం ప్రత్యేకతగా నిలిచింది. నూతన అధ్యక్షుడి ఏకగ్రీవ ఎన్నికతో సమావేశం ఉత్సాహభ రిత వాతావరణంలో ముగిసింది.


రాప్తాడు సర్పంచ్ బరిలో సాకే సరోజమ్మ

- టీడీపీ మద్దతుతో నామినేషన్ దాఖలు..

- కుటుంబ సభ్యులు, అనుచరుల హాజరు

రాప్తాడు, నవంబర్ 15 అనంత జనశక్తి న్యూస్

రాప్తాడు గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ మద్దతుతో సాకే సరోజమ్మ నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా రాప్తాడులోని శివాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం కుటుంబ సభ్యులు, అనుచరులతో కలిసి నామినేషన్ కేంద్రానికి చేరుకుని ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సరోజమ్మ భర్త, ఎస్.జె.ఆర్. కన్స్ట్రక్షన్స్ అధినేత సాకే జయరాముడు, ఆమె బావ, టీడీపీ మాజీ మండల కన్వీనర్ నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు. పలువురు పార్టీ నాయకులు, అనుచరులు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.



శెట్టూరు మండలం అయ్యగార్లపల్లిలో ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామి జాతర

కళ్యాణదుర్గం నవంబర్ 15 జనశక్తి న్యూస్

శెట్టూరు మండలం అయ్యగార్లపల్లి గ్రామంలో అత్యంత వైభవంగా జరుగుతున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి జాతర మహోత్సవాలు భక్తులతో కళకళలా డింది. గ్రామస్థుల ప్రత్యేక ఆహ్వానం మేరకు ఈ పవిత్ర జాతరకు కళ్యాణదుర్గం నియోజకవర్గ శాసనసభ్యు లు అమిలినేని సురేంద్ర బాబు ముఖ్య అతిథిగా విచ్చే శారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకు గ్రామస్థులు, తెలుగు దేశం పార్టీ (టీడీపీ) నాయకులు మరియు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. మంగళవా యిద్యాలు, కోలాటాల నడుమ ఆయనను అత్యంత భక్తిశ్రద్ధలతో ఆలయ ప్రాంగణానికి ఊరేగింపుగా తీ సుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గర్భగుడిలోకి వెళ్లి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఆయనకు వేదాశీర్వచనం అందించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధు లు, ఆలయ కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు మరియు చుట్టుపక్కల గ్రామాల నుంచి విచ్చేసిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేశారు.

ప్రభుత్వ బడుల రూపురేఖలు మారుస్తాం



- మంత్రి నారాయణ

- నెల్లూరు రూరల్ స్కూళ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- సౌత్ మోపూరు పాఠశాలలో మౌలిక వసతుల పరిశీలన

- విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు కల్పిస్తాం

- వాణిశ్రీ జెడ్పీ హైస్కూల్‌ను పరిశీలించిన నేతలు

నెల్లూరు నవంబర్ 15 అనంత జనశక్తి న్యూస్

నెల్లూరులో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుకుంటున్నాయి. ఈ క్రమంలోనే, ఆదివారం సెలవు రోజైనప్పటికీ మంత్రి నారాయణ క్షేత్రస్థాయిలో పర్యటించారు. నెల్లూరు రూరల్ పరిధిలోని సౌత్ మోపూరులో ఉన్న వాణిశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఆయన వెంట టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మేయర్ ఎలెక్ట్ రూప్ కుమార్ యాదవ్ ఉన్నారు. నెల్లూరు నగరంలోని పాఠశాలల తరహాలోనే, గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలపై కూడా మంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. సౌత్ మోపూరు స్కూల్ ఆవరణను కలియతిరుగుతూ, అక్కడ అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, కల్పిస్తున్న సౌకర్యాలను నేతలు క్షుణ్ణంగా పరిశీలించారు. కా ర్పొరేట్ స్థాయిలో వసతులు కల్పించి, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యమని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు.పాఠశాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చిం చిన నేతలు, సౌత్ మోపూరు జెడ్పీ హైస్కూల్ రూపురేఖలను పూర్తిగా మారుస్తామని హామీ ఇచ్చారు. ఆదివారం సెలవు రోజున కూడా ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయి పరిశీలన చేయడం ద్వారా, ప్రభుత్వ పాఠశాలల బలోపేతంపై తమకున్న నిబద్ధతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు

సీపీఎస్ ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

- కూటమి ప్రభుత్వానికి యూటీఎఫ్ శ్రీ సత్యసాయి జిల్లా శాఖ డిమాండ్



శ్రీ సత్యసాయి జిల్లా ప్రతినిధి, నవంబర్ 15, అనంత జనశక్తి న్యూస్ :

సుదీర్ఘకాలంగా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు సాగించిన పోరాటాల ఫలితంగా 2003 ఉపాధ్యాయ ని యామకాల్లో నియమితులైన సుమారు 11 వేల మంది ఉపాధ్యాయులు, ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడాన్ని యూటీఎఫ్ శ్రీ సత్యసాయి జిల్లా శాఖ స్వా గతించింది. ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపింది. ఆదివారం ధర్మవరం పట్టణంలోని యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ నాయక్ మాట్లాడారు. సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా యూటీఎఫ్‌తో పాటు పలు ఉపాధ్యాయ సంఘాలు దశాబ్దాలుగా గ్రామస్థాయి నుంచి దేశ రాజధాని ఢిల్లీ వరకు ఉద్యమాలు నిర్వహించాయని వారు గుర్తుచేశారు.ఈ పోరాటాల ఫలి తంగానే మహారాష్ట్ర, ఒడిశా వంటి రాష్ట్రాలు సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు. 2003 ఉపాధ్యాయ నియామకాల్లో ఉన్నవారికి పాత పెన్షన్ విధానం అమలు చేసిన తరహాలోనే రాష్ట్రంలో సీపీఎస్ పరిధిలో ఉన్న సుమారు రెండు లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయు లందరికీ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి న్యాయం చేయాలని కూటమి ప్రభుత్వాన్ని యూటీఎఫ్ శ్రీ సత్యసాయి జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షుడు కే. భూతన్న, ఉపాధ్యక్షు డు జీహెచ్ బాబు, రాష్ట్ర కౌన్సిలర్ మేరీ వరకుమారి, జిల్లా కార్యదర్శులు మల్లికార్జున, అమర్ నారాయణరె డ్డి, నాగేంద్రమ్మ, పూర్వపు జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, పూర్వపు జిల్లా కార్యదర్శి నారాయణస్వామి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ సన్నిధిలో మంత్రి సవిత



విజయవాడ నవంబర్ 15,అనంత జనశక్తి న్యూస్

ఇంద్రకీలాద్రిపై కొలువైన కనక దుర్గమ్మను రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదివారం దర్శించుకున్నారు. తనయుడు జగదీష్ సాయితో కలిసి మంత్రి సవిత దుర్గమ్మ అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు మంత్రి సవితకు ఆశీర్వచనాలు, అందజేశారు. దేవస్థాన అధికారులు మంత్రికి అమ్మవారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలు అందజేశారు. పూజా కార్యక్రమాల తరవాత క్యూ లైన్లో భక్తులతో మంత్రి సవిత మాట్లా డుతూ సౌకర్యాల కల్పనపై ఆరా తీశారు..దేవస్థానంలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నారని భక్తులు తెలిపడంతో మంత్రి ఆనందం వ్యక్తంచేశారు. అంతకు ముందు దేవస్థానానికి వచ్చిన మంత్రికి పాలక మండలి సభ్యులు, అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు వీరంకి వెంకట గురుమూర్తి, పేరేపీ ఈశ్వర్, ఆలయ అధికారులు, ఇతర కూటమి నాయకులు పాల్గొన్నట్లు మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

ఎన్నికల కోడ్ నేపథ్యంలో "పీజీఆర్ఎస్" రద్దు

- జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

- ఈ నెల 16వ తేదీతో పాటు డిసెంబర్ 3 వరకు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ తాత్కాలిక నిలిపివేత

కడప, నవంబర్ 15 : అనంత జనశక్తి న్యూస్

జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున, కడప కలెక్టరేట్‌లో నవంబర్ 16వ తేదీ సోమవారం నిర్వహించాల్సిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్), రోజువారీ ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాలను రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్ర వర్తనా నియమావళి డిసెంబర్ 3వ తేదీ వరకు అమలులో ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల నియమావళి ముగిసే వరకు ప్రతి సోమవారం నిర్వహించే పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.ప్రజలు ఈ విషయాన్ని గమనించి, ఫిర్యాదులు, అర్జీల సమర్పణ కోసం నవంబర్ 16న కలెక్టరేట్‌కు రావద్దని జిల్లా కలెక్టర్ సూచించారు.

కడుపు ఉబ్బరానికి ఇదిగో పరిష్కారం: గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ చెప్పిన అద్భుత పండు





గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ జోసెఫ్ సల్హాబ్ తరచుగా తన సోషల్ మీడియా ఫాలోవర్స్‌తో ఆరోగ్యం, పోషకాహార చిట్కాలను పంచుకుంటారు. ముఖ్యంగా జీర్ణవ్యవస్థ, కాలేయ ఆరోగ్యం గురించి ఆయన సలహాలు ఇస్తుంటారు. జూన్ 1న ఆయన ఒక అద్భుతమైన పండు గురించి చర్చించారు. దీన్నిక్రమం తప్పకుండా తీసుకుంటే జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి చాలా సహాయపడుతుందని చెప్పారు. ఈ పండును రుచికరంగా ఎలా తీసుకోవాలో కూడా ఆయన వివరించారు. అది ఏమిటో తెలుసుకుందాం.

బొప్పాయి: జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి అద్భుతమైన పండు

గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ తన ఇన్‌స్టాగ్రామ్ వీడియోలో బొప్పాయి జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి తోడ్పడే అద్భుతమైన పండు అని వివరించారు. ఇది గుండెల్లో మంట, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది కాబట్టి, మన జీర్ణవ్యవస్థకు ఉత్తమమైన పండ్లలో ఇది ఒకటి.

జీర్ణవ్యవస్థకు ఆరోగ్యకరమైన స్మూతీ

డాక్టర్ సల్హాబ్ ప్రకారం, బొప్పాయిని నేరుగా తినడం మంచిదే. అయితే, దీన్ని ఐస్, తేనె లేదా దాల్చినచెక్క వంటి నచ్చిన స్వీటెనర్, సాధారణ పాలు లేదా కొబ్బరి పాలతో కలిపి స్మూతీగా తయారు చేసుకోవచ్చు. "ఇది జీర్ణవ్యవస్థకు ఆరోగ్యకరమైన స్మూతీగా తయారవుతుంది. ఉదయాన్నే మీకు ఉత్తేజం లభిస్తుంది.." అని డాక్టర్ సల్హాబ్ చెప్పారు.


క్లీవ్‌ల్యాండ్ క్లినిక్ ప్రకారం, బొప్పాయి జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి తోడ్పడటమే



కాకుండా, అనేక ఇతర ప్రయోజనాలను కూడా కలిగి ఉంది. ఇది కంటి చూపును కాపాడుతుంది, వాపును నిరోధిస్తుంది. రక్తంలో చక్కెరను తగ్గిస్తుంది. గుండెను రక్షిస్తుంది. విటమిన్ సి పుష్కలంగా ఉండే పోషకమైన మూలం కాబట్టి, ఇది అనేక వ్యాధులతో పోరాడటానికి శరీరానికి సహాయపడుతుంది.




విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాలు ఊపిరితిత్తుల క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఈ విటమిన్ ప్యాంక్రియాటిక్ క్యాన్సర్‌కు చికిత్స చేయడంలో కూడా సహాయపడుతుంది. ఒక అధ్యయనం ప్రకారం బొప్పాయిలోని లైకోపీన్ వంటి మొక్కల రసాయనాలు (ఫైటోన్యూట్రియెంట్స్) క్యాన్సర్‌తో పోరాడటానికి సహాయపడతాయి.



జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి ఏ ఆహారాలు, పండ్లు మద్దతు ఇస్తాయో తెలుసుకోవడం ముఖ్యం. అదే సమయంలో మలబద్ధకం, కడుపు ఉబ్బరం, విరేచనాలు వంటి సమస్యలను నివారించడానికి జీర్ణవ్యవస్థకు హానికరమైన ఆహారాలపై కూడా దృష్టి పెట్టాలి. గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ సౌరభ్ సేథీ సూచించిన అలాంటి ఆహారాల జాబితా ఇక్కడ ఉంది.

రోజంతా డెస్క్ వద్ద కూర్చునే వారికి సరైన ఆహారం: పోషకాహార నిపుణురాలు చెప్పిన 5 చిట్కాలు



మన రోజులో ఎక్కువ భాగం కుర్చీలకు,స్క్రీన్‌లకు అతుక్కుపోయినట్లుగానే గడుస్తోంది. రోజంతా కూర్చోవడం వల్ల మీ ఆరోగ్యానికి కలిగే నష్టం అందరికీ తెలిసిందే. ఇది అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. అయితే, సరైన పోషకాహారంతో మీరు రోజంతా కూర్చోవడం వల్ల కలిగే నష్టాలను ఎదుర్కోవచ్చు. ముంబైలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ హాస్పిటల్ కన్సల్టెంట్, స్పోర్ట్స్ న్యూట్రిషనిస్ట్ పూజా ఉదేశి హిందుస్తాన్ టైమ్స్ లైఫ్‌స్టైల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆధునిక డెస్క్ ఉద్యోగాలు, ఎక్కువసేపు కూర్చోవడం మన ఆరోగ్యంపై ఎలా తీవ్ర ప్రభావం చూపుతుందో వివరించారు.



"ఈ రోజుల్లో మనలో చాలా మంది రోజులో ఎక్కువ సమయం కూర్చొనే గడుపుతున్నారు. అది డెస్క్ వద్ద అయినా, మీటింగ్‌లలో అయినా, లేదా ప్రయాణంలో అయినా. ఈ నిశ్చల జీవనశైలిని తప్పించుకోలేని పరిస్థితి. కానీ, ఇది బద్ధకం, బరువు పెరగడం, చివరికి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు. సరైన పోషకాహారం ఎక్కువసేపు కూర్చోవడం వల్ల కలిగే కొన్ని ప్రభావాలను తగ్గించడంలో సహాయపడుతుంది. డెస్క్ ఉద్యోగిగా ఉండటం అంటే మీ ఆరోగ్యాన్ని త్యాగం చేయడం కాదు. మీరు రోజంతా కూర్చున్నప్పటికీ, ఆలోచనాత్మకమైన ఆహార ఎంపికలు, శ్రద్ధగల అలవాట్లతో మీ శరీరం, మెదడుకు మద్దతు ఇవ్వవచ్చు" అని పూజా ఉదేశి వివరించారు.

మంచి పోషకాహారం అనేది ముందుకు సాగడానికి మార్గం. నిశ్చల జీవనశైలి చెడు పరిణామాలను తగ్గించడంలో ఇది మొదటి రక్షణ మార్గం. మీరు రోజంతా ఎక్కువ గంటలు కూర్చున్నట్లయితే మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పూజా ఉదేశి సూచించిన 5 పోషకాహార సంబంధిత చిట్కాలను ఇక్కడ తెలుసుకోండి.

1. సమతుల్య అల్పాహారంతో ప్రారంభించండి

చేయకూడనిది: అల్పాహారాన్ని



వదిలేయడం లేదా అధిక కార్బోహైడ్రేట్లు ఉన్న ఆహారాలు మధ్యాహ్నం నాటికి శక్తిని కోల్పోయేలా చేస్తాయి.


మేలైన ఎంపిక: దీనికి బదులుగా కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు (ఓట్స్ లేదా హోల్ గ్రెయిన్ టోస్ట్ వంటివి), ప్రొటీన్ (గుడ్లు, పెరుగు లేదా నట్ బట్టర్), ఆరోగ్యకరమైన కొవ్వులు (అవకాడో లేదా చియా గింజలు) కలిగిన సమతుల్య భోజనం లక్ష్యంగా పెట్టుకోండి. ఈ కలయిక మీ మెదడుకు శక్తిని అందిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడానికి సహాయపడుతుంది.

2. పోషకాలు అధికంగా ఉండే భోజనంపై దృష్టి పెట్టండి

డెస్క్ ఉద్యోగాలలో శారీరక కదలిక తక్కువగా ఉంటుంది కాబట్టి, ప్రతి ముద్ద లెక్కలోకి రావాలి. అధిక కేలరీలు లేకుండా ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచడానికి ఫైబర్, లీన్ ప్రొటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉండే భోజనాన్ని ఎంచుకోండి.

ఉదాహరణకు, ఆలివ్ ఆయిల్‌తో గ్రిల్డ్ చికెన్ / పనీర్ సలాడ్, వేయించిన కూరగాయలతో బురిటో బౌల్స్, లేదా హోల్ గ్రెయిన్ టోస్ట్‌తో పప్పు సూప్.

స్నాక్ ట్రాప్ (చిరుతిండి ఉచ్చు)ను నివారించండి. అనాలోచితంగా చిరుతిళ్లు తినడం డెస్క్ లైఫ్‌లో ఒక సాధారణ సమస్య. జంక్ ఫుడ్‌ను కంటికి



కనిపించకుండా ఉంచండి. మిశ్రమ గింజలు (నట్స్), పండ్లు, వేయించిన శనగలు లేదా కూరగాయలతో హమ్మస్ వంటి ఆరోగ్యకరమైన ఎంపికలను నిల్వ చేసుకోండి.

భోజనాల మధ్య మీకు నిజంగా ఆకలిగా అనిపిస్తే, ప్రొటీన్ అధికంగా ఉండే చిరుతిండి తీసుకోండి. ఇది దృష్టిని కేంద్రీకరించడానికి, భోజనం తర్వాత వచ్చే బద్ధకాన్ని నివారించడానికి సహాయపడుతుంది.

3. హైడ్రేషన్ తప్పనిసరి


శరీరంలో డీహైడ్రేషన్ (నిర్జలీకరణం) తరచుగా ఆకలి లేదా అలసటగా మాస్‌క్‌గా కనిపించవచ్చు. మీ డెస్క్ వద్ద ఒక నీటి సీసాను ఉంచండి. రోజంతా కొద్ది కొద్దిగా నీరు త్రాగండి. హెర్బల్ టీలు లేదా నిమ్మకాయ, దోసకాయ లేదా పుదీనాతో కలిపిన నీరు అదనపు చక్కెరలు లేకుండా హైడ్రేటెడ్‌గా ఉండటానికి గొప్ప మార్గాలు. రోజుకు కనీసం 6-8 గ్లాసుల నీరు త్రాగాలని లక్ష్యంగా పెట్టుకోండి.

4. కెఫీన్, చక్కెరను పరిమితం చేయండి

మధ్యాహ్నం మీ పని నెమ్మదిగా ఉన్నప్పుడు మూడో కప్పు కాఫీ లేదా చక్కెర కలిగిన స్నాక్ తక్షణ పరిష్కారంలా అనిపించవచ్చు. కానీ, ఇది తర్వాత శక్తిని కోల్పోయేలా చేస్తుంది. ఉదయం నుంచీ 1-2 కప్పుల కెఫీన్‌కు కట్టుబడి ఉండండి. పండ్లు లేదా పెరుగు వంటి సహజంగా శక్తినిచ్చే చిరుతిళ్లను ఎంచుకోండి.

5. శ్రద్ధతో తినడం ముఖ్యం

స్క్రీన్ చూస్తూ తినడం సులభం. కానీ, ఇది తరచుగా అతిగా తినడానికి దారితీస్తుంది. వీలైనప్పుడు భోజనం కోసం మీ డెస్క్ నుండి దూరంగా అడుగు పెట్టండి. ఐదు నిమిషాల శ్రద్ధతో తినడం కూడా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, మీకు మరింత సంతృప్తిని ఇస్తుంది.



సోనాక్షి సిన్హా మార్ఫింగ్ ఫొటోల వివాదం

నటి సోనాక్షి సిన్హా మార్ఫింగ్ ఫోటోల కేసులో ఢిల్లీలో అరెస్టయిన ఆర్యన్ దీపక్ జైన్‌ను ముంబై కోర్టు విడుదల చేసింది. సరైన అరెస్ట్ నిబంధనలు, బీఎన్ఎస్ఎస్ చట్ట నిబంధనలను పోలీసులు పాటించకపోవడంతో ఈ అరెస్ట్ అక్రమమని మేజిస్ట్రేట్ స్పష్టం చేసింది. సోనాక్షి సిన్హా ఫిర్యాదు మేరకు ముంబైలోని బాంద్రా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా, పోలీసులు ఢిల్లీలోని షహద్రా ప్రాంతంలో ఆర్యన్ దీపక్ జైన్‌ను అదుపులోకి తీసుకుని ముంబైకి తీసుకువచ్చారు. అయితే, నిందితుడిని ముంబైకి తీసుకువచ్చే ముందు ఢిల్లీలోని స్థానిక మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చడంలో పోలీసులు విఫలమయ్యారని కోర్టు గుర్తించింది. ఏడు సంవత్సరాల వరకు శిక్ష పడే అవకాశం ఉన్న కేసుల్లో బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 35(1)(b) ప్రకారం తప్పనిసరిగా పాటించాల్సిన నిబంధనలను, అరెస్ట్ కారణాన్ని నమోదు చేయడంలో దర్యాప్తు అధికారులు విఫలమయ్యారని న్యాయస్థానం పేర్కొంది. కేవలం దర్యాప్తు అవసరం అనే సాకుతో చట్టపరమైన రక్షణలను విస్మరించి ఎవరినీ నిర్బంధించలేమని తేల్చిచెప్పిన మేజిస్ట్రేట్, నిందితుడిని తక్షణమే విడుదల చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు.



ఒక్క సినిమా చేసి తిరిగి వెళ్లిపోవాలనుకున్నా!

'ప్రతి మగాడి విజయం వెనుక ఓ స్త్రీ ఉంటుందంటారు. ఈ సినిమాలో ఒక అమ్మాయి విజయం వెనుక ఒక గొప్ప మనసున్న అబ్బాయి ఉంటాడు. వీళ్లిద్దరి చుట్టూ సాగే ఆసక్తికర కథాంశంతో రూపొందిన ఈ సినిమా కచ్చితంగా ప్రేక్షకులకు ఓ గొప్ప అనుభూతిని అందిస్తుంది. నేనిందులో కల్పన అనే పల్లెటూరి అమ్మాయి పాత్రలో కనిపిస్తా. అంతరిక్షంలోకి వెళ్లాలన్నదే తన లక్ష్యం. ఈ ప్రయాణంలో దుల్కర్ చేసిన కృష్ణ పాత్ర ఆమెకి ఎలా అండగా నిలిచిందనేది ఆసక్తికరంగా ఉంటుంది". "నా జీవితంలో ఎప్పుడూ అనుభవించని ఓ పాత్రని ఈ సినిమాతో ఎక్స్‌పీరియన్స్ చేయడం నాకు ఓ కొత్త అనుభూతిని అందించింది. నా నిజ జీవితానికి పూర్తి భిన్నమైన పాత్రిది. ఈ సినిమాలో కల్పన చాలా అమాయకంగా.. ఎప్పుడూ ప్రశాంతంగా కనిపిస్తుంది. ఎప్పుడూ అంతరిక్షం గురించే ఆలోచిస్తుంటుంది. దర్శకుడు ఈ పాత్ర గురించి చెప్పినప్పుడు నా బాల్యం గుర్తొచ్చింది. ఆ జ్ఞాపకాల్ని ఈ పాత్ర చేయడానికి ఉపయోగించుకున్నా. యూఎస్‌లో పుట్టి పెరిగిన నాకు ఈ పల్లెటూరి పాత్రలోకి మారడం సవాల్‌గానే అనిపించింది".



మమ్ముట్టి చాలా రూడ్ అనుకున్నా



సినిమా ఇండస్ట్రీలో తొలి పరిచయాలు కొన్నిసార్లు అపార్థాలకు దారితీస్తుంటాయి. అయితే, మరోసారి కలిసి పనిచేసినప్పుడు ఆ అభిప్రాయాలు మారిపోతుంటాయి. సరిగ్గా ఇలాంటి అనుభవమే తనకు ఎదురైందని కోలీవుడ్ నటుడు ధనుష్ వెల్లడించారు. మలయాళ అగ్రనటుడు మమ్ముట్టి గురించి గతంలో తనకున్న అభిప్రాయం.. తాజాగా ఆయనతో కలిసి పనిచేశాక పూర్తిగా మారిపోయిందని చెప్పారు. ధనుష్, మమ్ముట్టి గతంలో 2013లో వచ్చిన మలయాళ చిత్రం 'కమ్మత్ అండ్ కమ్మత్'లో కలిసి నటించారు. ఈ సినిమా ద్వారా ధనుష్ మలయాళ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టారు. అయితే, ఇందులో ఆయన అతిథి పాత్రలో మాత్రమే కనిపించారు. మమ్ముట్టితో కలిసి కేవలం రెండు రోజులే పనిచేసే అవకాశం వచ్చింది. ఆ కొద్దిపాటి పరిచయంతోనే మమ్ముట్టి ప్రవర్తన తనకు కాస్త రూడ్‌గా అనిపించిందని ధనుష్ గుర్తుచేసుకున్నారు. తాజాగా రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో తెరకెక్కిన 'ఓఎం' సినిమా కోసం వీరిద్దరూ మరోసారి కలిశారు. మమ్ముట్టితో ఎక్కువ సమయం గడిపే అవకాశం ధనుష్‌కు దక్కింది.

దంపతులమే.. కానీ,

వేర్వేరుగా ఉంటున్నాం

తాను ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండనని చెప్పారు నటి రమ్యకృష్ణ. వర్క్ విషయం తప్ప ఇతర విషయాలు ఎవరికీ చెప్పడం తనకు ఇష్టం ఉండకపోవడమే ఇందుకు కారణమని తెలిపారు. తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆమె మొదటి సారి తన వ్యక్తిగత జీవితం గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. అవి ఆమె మాటల్లోనే..

14ఏళ్ల వయసులో ఇండస్ట్రీలోకి వచ్చా..

"నేను 14 ఏళ్ల వయసులోనే పరిశ్రమలోకి వచ్చాను. నా భరతనాట్యం అరంగేట్రం ఫొటోలు చూసి భారతీరాజా, టి.రాజేంద్ర ఇద్దరూ ఫోన్ చేశారు. కానీ, ఒకరి సినిమాలో నటిస్తే.. మరొకరి సినిమా వదులుకోవాలి. దీంతో ఆ సమయంలో ఇద్దరి సినిమాలూ చేయలేదు. ఒక కమెడియన్‌తో తమిళ సినిమా చేశాను. అదే నా మొదటి చిత్రం. ఒక హీరోయిన్ ఎలా అయితే.. కెరీర్ స్టార్ట్ చేయకూడదో.. నేను అలా ప్రారంభించాను.నేను ఇప్పటి వరకూ చేసిన చాలా పాత్రలు అంత గుర్తింపునిస్తాయని అనుకోలేదు. 'అమ్మోరు' సినిమా కూడా అంత హిట్ అవుతుందని ఊహించలేదు. 'అల్లుడా మజాకా', 'అల్లరి ప్రియుడు' లాంటి సినిమాల సమయంలో అమ్మోరు చేశాను. భిన్నమైన జానర్స్. రాఘవేంద్రరావు ఏమీ పట్టించుకోకుండా చేయాలని చెప్పారు. అమ్మోరు సినిమాకు పడిన కష్టం నేను దేనికీ పడలేదు. అప్పట్లో సీజీ కొత్త కావడంతో లండన్ నుంచి బ్లూ కలర్ మేకప్ తెప్పించారు. 10 చేతుల సన్నివేశం కోసం ఉదయం నుంచి కర్రకు కట్టేసి ఉంచేవారు. నిజమైన ఆయుధాలు పట్టుకుని కదలకుండా అలానే ఉండేదాన్ని. వాష్‌రూమ్‌కు వెళ్లడానికీ కుదిరేది కాదు. అప్పుడు మేం పడిన కష్టంలో ఇప్పటి వాళ్లు పావువంతు కూడా పడడం లేదు.

వైభవ్ కెప్టెన్సీ రికార్డు

ఇందౌర్: అరంగేట్రం నుంచి రికార్డుల మీద రికార్డులు సృష్టిస్తున్న భారత యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ.. మరో ఘనత సాధించాడు. టీ20ల్లో ఒక జట్టుకు నాయకత్వం వహించిన పిన్న వయస్కుడిగా వైభవ్ (15 ఏళ్ల 232 రోజులు) రికార్డు సృష్టించాడు. శనివారం ఆరంభమైన ముస్తాక్ అలీ టోర్నీలో సౌరాష్ట్రతో తలపడిన బిహార్ జట్టుకు అతడు సారథ్యం వహించాడు. దీంతో జాక్ వక్కుచ్ (క్రొయేషియా, 17 ఏళ్ల 311 రోజులు) గత సంవత్సరం సైప్రస్‌తో మ్యాచ్‌లో నెలకొల్పిన రికార్డు బద్దలైంది. అయితే సారథిగా బిహార్‌ను వైభవ్ గెలిపించలేకపోయాడు. బ్యాటింగ్‌లోనూ (12 బంతుల్లో 18) విఫలమయ్యాడు. ఈ మ్యాచ్‌లో మొదట బిహార్ 9 వికెట్లకు 137 పరుగులు చేస్తే.. సౌరాష్ట్ర 16.3 ఓవర్లలో 5 వికెట్లే కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది.



టెస్టు జట్టులో గుర్నూర్

న్యూజిలాండ్‌తో ఈ నెల 19 నుంచి రెండు టెస్టుల సిరీస్‌లో తలపడే భారత జట్టులో ఒక మార్పు చోటు చేసుకుంది. ప్రస్తుతం వన్డే సిరీస్‌లో ఆడుతున్న యువ ఫాస్ట్‌బౌలర్ గుర్నూర్ బ్రార్ టెస్టు జట్టులో కూడా స్థానం సంపాదించాడు. ఈ సిరీస్‌కు పిచ్‌లు పేసర్లకు అనుకూలించేలా ఉంటాయన్న అంచనాల నేపథ్యంలో గుర్నూర్‌ను ఎంపిక చేసిన సెలక్టర్లు.. స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్‌ను జట్టు నుంచి విడుదల చేశారు. సీనియర్ స్పిన్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా ఒక్కడికే తుది జట్టులో చోటు ఇచ్చే అవకాశం ఉండడం, వాషింగ్టన్ సుందర్ రూపంలో మరో స్పిన్నర్ కూడా అందుబాటులో ఉండడంతో కుల్‌దీప్‌ను న్యూజిలాండ్ నుంచి పంపించేస్తున్నారు. అక్కడ ఖాళీగా ఉండడం కంటే స్వదేశంలో దేశవాళీ క్రికెట్ ఆడుకోవడం మంచిదనే ఉద్దేశంతో కుల్‌దీప్‌ను జట్టు నుంచి విడుదల చేసినట్లు తెలుస్తోంది. మరోవైపు గాయం నుంచి కోలుకున్న వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ న్యూజిలాండ్‌కు చేరుకుని, టెస్టు జట్టుతో కలిశాడు.

కివీస్‌తో టెస్టు సిరీస్‌కు భారత జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, దేవ్‌దత్ పడిక్కల్, సాయిసుదర్శన్, నితీశ్‌కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, రిషబ్ పంత్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా, అన్ష్ ల్ కంబోజ్, జస్‌ప్రీత్ బుమ్రా, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాశ్‌దీప్, మహ్మద్ సిరాజ్, గుర్నూర్ బ్రార్.

గుజరాత్ గూటికి హర్షల్


దిల్లీ: సన్‌రైజర్స్ హైదరాబాద్ పేసర్ హర్షల్ పటేల్‌ను వదులుకోనుంది. గుజరాత్ టైటాన్స్‌తో రూ.4 కోట్ల నగదు ఒప్పందం చేసుకోవాలని నిర్ణయించుకుంది. 2025 మెగా వేలంలో హర్షల్‌కు దక్కిన ధరలో ఇది సగం మాత్రమే. తాజా ఒప్పందం కారణంగా గుజరాత్ దగ్గర వేలం కోసం ఉన్న మొత్తం నుంచి రూ. 4 కోట్లు కోత పడుతుంది. అది సన్‌రైజర్స్ హైదరాబాద్ ఖాతాలో జమ అవుతుంది. క్యాష్ ట్రేడ్ అంటే కేవలం ఒక జట్టు నుంచే ఆటగాడి బదిలీ జరుగుతుంది. మరో జట్టు అందుకు ప్రతిఫలంగా నగదు ఇస్తుంది. తమ రాష్ట్రానికి చెందిన హర్షల్‌ను దక్కించుకోవడానికి గుజరాత్ ఇంతకుముందు కూడా ప్రయత్నించింది. 2024 వేలంలో రూ.10.5 కోట్ల వరకు పెట్టాలని అనుకున్నా.. పంజాబ్ కింగ్స్ రూ.11.75 కోట్లతో ఈ పేసర్‌ను సొంతం చేసుకుంది. 2025 మెగా వేలంలో అతడి కోసం రూ.6.5 కోట్ల వరకు వెళ్లిన జీటీ.. ఆపై వదిలేసింది.



చరిత్ర సృష్టించిన లక్ష్య సేన్

భారత యువ షట్లర్ లక్ష్యసేన్ అద్భుతం చేశాడు. వరుసగా రెండో టైటిల్‌ను ఖాతాలో వేసుకున్నాడు. జపాన్ మాస్టర్స్ ప్రపంచ టూర్ సూపర్ 500 టోర్నీ విజేతగా నిలిచాడు. అంతకుముందు హైలో ఓపెన్ టైటిల్‌ను నెగ్గిన సంగతి తెలిసిందే. జపాన్ మాస్టర్స్ సూపర్ 500 ఫైనల్ పోరు ఉత్కంఠభరితంగా సాగింది. విజయం కోసం చివరి వరకూ జపాన్ షట్లర్ కొకి వతనబె, లక్ష్యసేన్ పోరాడారు. లక్ష్య సేన్ 13-21, 21-18, 21-14 తేడాతో కొకిపై విజయం సాధించాడు. తొలి గేమ్‌ను కోల్పోయిన తర్వాత రెండో గేమ్‌లో తీవ్ర పోటీ ఎదురైనా లక్ష్యసేన్ మాత్రం తలొగ్గలేదు. వరుసగా రెండు గేమ్‌ల్లో నెగ్గి టైటిల్‌ను ఎగరేసుకుపోయాడు. దీంతో ఈ టోర్నీ నెగ్గిన తొలి భారత ఆటగాడిగా లక్ష్యసేన్ నిలిచాడు. ఇప్పుడీ విజయంతో లక్ష్యసేన్ వరుసగా రెండు బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ టైటిళ్లను సాధించినట్లైంది.





PRINTER, PUBLISHER AND OWNED BY SHANKARAGALLU VENKATESULU, AND PRINTED AT FLAT NO 402,4 FLOOR RADHAMADHAV NILAYAM,BESIDE SURYAVAMSHIGARDEN2,SURYAVAMSHI COLONY, PEDDA AMBERPET., RANGAREDDY, TELANGANA 501505. EDITOR : SHANKARAGALLU VENKATESULU. Printing Press M/S. TRIPURA PUBLICATIONS HOUSE NO.: 58518, REVENUE WARD NO: 05, ASHOK NAGAR COLONY, KAMAREDDY (TOWN & POST), MANDAL, TELANGANA 503111. Email: anantha janasakshi2019@gmail.com, Cell : 9533633213, RNI REGD NO : TGTEL/26/A4945